Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 173 విశాఖపట్నం, 20 ఏప్రిల్ 2025 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250

## బారువా తీరంలో తాబేళ్ల పండుగ

### కేంద్ర మంత్రి రామ్మోహన్ చేతుల మీదుగా ప్రారంభం



**సోంపేట, విశాఖ సమాచారమ్ :** సర్దార్ గౌతు లచ్చన స్ఫూర్తితో బారువా బీచ్‌ను ప్రత్యేక చర్యలతో మరో గోవా తరహాలో టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలంలోని సుందర బారువ సాగర తీరంలో మే 2, 3 తేదీల నుంచి బీచ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బారువా తీరం ఒక అద్భుత వేడుకకు వేదిక కానుందని, ఇది రెండో గోవా రీతిలో తలపించేట్టుగా అన్ని రకాల హంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. స్థానికుల సహకారంతో ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్ది, అన్ని రాష్ట్రాల ప్రజలకు గొప్ప పర్యాటక కేంద్రంగా బారువ సముద్రతీరాన్ని తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

**ప్లాస్టిక్ రహితంగా చేస్తే మరింత అభివృద్ధి..**

స్థానిక ప్రజలు ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చిదిద్దినప్పుడే ఈ ప్రాంతానికి సీఎం చంద్రబాబుని తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి రామ్మోహన్ అన్నారు. ఉదయం ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టి ప్రకృతి ప్రేమికులకు, ...(మిగతా 2లో)



## ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

### 2 నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి



**అమరావతి, విశాఖ సమాచారమ్ :** ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్డ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు ...(మిగతా 2లో)



## తిరుమల పవిత్రతను కాపాడండి

- చెత్తా చెదారంతో అపవిత్రం చేయవద్దు
- ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని పాటించాలి
- స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో అదనపు ఇవో

**తిరుమల, విశాఖ సమాచారమ్ :** పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. ...(మిగతా 2లో)

## పార్టీలో కోటరీ అన్నది లేనేలేదు


### విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ వైవి



**విజయవాడ, విశాఖ సమాచారమ్ :** సిట్ విచారణ తర్వాత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేయడం కలకలం రేపుతోంది. అయితే, సాయిరెడ్డి వ్యాఖ్యలకు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గట్టిగా ...(మిగతా 2లో)

## కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

- జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ల స్టేషన్
- గుంటూరు రేంజ్ అధికారులతో హోంమంత్రి సమీక్ష



**గుంటూరు, విశాఖ సమాచారమ్ :** కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాని కూడా అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు. ఇక, సైబర్ క్రైమ్ ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో ...(మిగతా 2లో)

## 4 వసంతాల మేయర్ పదవి సంతృప్తినిచ్చింది



- వివరాలు 2లో

- ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగింది
- సహకరించిన విశాఖ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు
- విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం నా అదృష్టం
- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

## ఎట్టకేలకు విశాఖ మేయర్ పీఠం టీడీపీ కైవసం

### జీవీఎంసీ కార్యాలయం ఎదుట కూటమి నేతల సంబరాలు

### ఈ నెల 26న కొత్త మేయర్‌కు ఎన్నిక... షురూ!!



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయంగా కీలక మలుపు తిరిగింది. విశాఖ మేయర్ గొలగాని వెంకట హరి కుమారిపై ఎన్డీయే కూటమి సభ్యులు ...(మిగతా 2లో)

## జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాసం తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

### విశాఖ జిల్లా కలెక్టర్, ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్



-2లో

## వచ్చే మంగళవారం వయోవృద్ధుల ఆట - పాట




**విశాఖ, విశాఖ సమాచారమ్ :** మీట్-గ్రీట్-ట్రీట్ పేరుతో ఏప్రిల్ 22వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వయోవృద్ధులకు ఆట-పాట వినోద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కన్సరన్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన నిర్వాహకులు డా. పి.కె.జోష్ తెలియజేశారు. నగరంలోని సుమారు 300 మంది వయోవృద్ధులు ఒక చోటకు చేర్చి వారందరినీ ఒకరికొకరు పరిచయం చేసుకునేలాగా అనంతరం వివిధ వినోదభరిత కార్యక్రమాలతో సరదాగా సాయంత్రం వరకు గడిపి మధుర అనుభూతులతో వెనుదిరగాలనేది ట్రస్ట్ ఆశయమని డా.జోష్ తెలియ జేశారు. గత సంవత్సరం మే నెలలో మీట్-గ్రీట్-ట్రీట్ ...(మిగతా 2లో)

Meet · Greet · Treat · Fun · Fellowship · Friendship
MGT2
Meet, Greet & Treat
on 22nd April, 2025, from 9:00 am to 6:00pm
Venue: 3rd Floor, Alluri Seetharamaraju Vignana Kendram, Dabagardens, Visakhapatnam.
A Day Out for SENIOR CITIZENS to foster Fun, Fellowship & Friendship
Organised by : CONCERN Charitable Trust & Vizag Children's Club
In association with Alluri Seetharama Raju Vignana Kendram



Events at a glance

GROUP EVENTS
* Musical Chairs
* Ball & Bucket
* Stick Bindi Blindfolded
* Grouping game

INDIVIDUAL EVENTS
* Singing
* Dance
* Mimicry
* Comedy
* Puzzles & Jokes

Body & Mind Games
* Brain Gym exercise
* Mobility exercise on chair
* Memory test

OTHER ATTRACTIONS
* Lucky Dip every half an hour
* Surprise Gifts
* Competition Prizes

Registration Fee
Senior Citizen - Single Rs.300/-
Senior Citizens - Couple Rs.500/-
(Special Offer)
No Registration at the venue

Scan to Register

BANK DETAILS
CONCERN
A/c No. 39844243093
IFS Code : SBIN0007642
Please Share your registration screenshots with your Name to 8688739376

Which includes Breakfast, Lunch, Tea / Coffee & Snacks, Competition prizes, Lucky dip, Surprise gifts etc.

Dr. P. K. Jose 9440156638
Dr. K. Rama Prabha 9492348428
S. Veerabhadra Rao 9393949345
To avail entry badge please show your payment screenshot at the reception.

Hearty welcome to all the Senior Citizens

2nd pages.qxd 4/19/2025 8:31 PM Page 2



# నా పని నన్ను చేసుకోనివ్వండి.. అమెరికాను గ్రేట్‌గా మారుస్తా: ట్రంప్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న డిపోర్టేషన్ విధానంపై ఇతర దేశాల్లోనే కాకుండా అగ్రరాజ్యంలోనూ వ్యతిరేకతలు నెలకొంటున్నాయి. కిల్మార్ అబ్రెగో గార్సియా అనే వ్యక్తిని ట్రంప్ యంత్రాంగం ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన విషయంపై తీవ్ర దుమారం రేగింది. ట్రంప్ నిర్ణయాలను ఆయన రాజకీయ ప్రత్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. కాగా ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ.. షేర్ చేసిన ఫొటో.. మార్ఫింగ్ ఫొటో అని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని.. గ్యాంగ్ పేరుతో అతడు టాటూ కూడా వేయించుకున్నాడన్నారు. న్యాయస్థానాలు కూడా ఈవిషయాన్ని ధ్రువీకరించాయని, అమెరికాను గ్రేట్‌గా మార్చడానికే ఇటువంటి చర్యలు తీసుకుంటున్నానన్నారు. దయచేసి తన పనిని తాను చేసుకోనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం ట్రంప్ గార్సియా చేతివేళ్లకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. "ఇటువంటి హింసాత్మక ముఠా సభ్యుడికి మద్దతిస్తూ.. ప్రతిపక్ష డెమోక్రాట్లు అతడిని అమాయకుడిగా పేర్కొంటున్నారు. అతడు క్రూర స్వభావం కలవాడని.. భార్యని తీవ్రంగా కొట్టి హింసిస్తాడని..అధికారులు పేర్కొన్నారు. అవన్నీ దృష్టిలోపెట్టుకొని ఇటువంటి చెడు స్వభావం గల వ్యక్తులను అమెరికా నుంచి బహిష్కరిస్తూ.. దేశాన్ని మళ్లీ గొప్పగా చేయడానికి కృషి చేస్తున్నాను" అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. అయితే ఇది ఆ వ్యక్తికి సంబంధించిన టాటూ కాదని.. చేతివేళ్ల ఫొటో తీసి దానిపై టాటూను టైప్ చేసినట్లుగా ఉందని పలువురు నెటిజన్లు అనుమానం వ్యక్తంచేశారు. మిన్నెసోటా రాష్ట్ర మాజీ సెనేటర్ లిండా హిగ్గిన్స్ దీనిపై స్పందిస్తూ.. ట్రంప్ తను చేస్తున్న చట్టవిరుద్ధమైన చర్యలు బాగా కనిపించేలా ఫొటోను రూపొందించారని అన్నారు. ఫొటోషాప్ గురించి ఆయనకు ఎవరైనా నేర్పించాల్సి ఉంటుందన్నారు. పలువురు నెటిజన్లు గార్సియాకు సంబంధించిన పాత చిత్రాలను పంచుకుంటూ.. ఆయన చేతివేళ్లపై 'ఎం-13' అక్షరాలు లేవని పేర్కొంటున్నారు.

# గగనతలంలో 'స్మైలీ ఫేస్'.. ఆవిష్కృతం కానున్న అద్భుతం..

**ఖగోళంలో రెండు గ్రహాలు, చంద్రుడు అతి సమీపంలో రానుండటంతో ఒక అరుదైన దృశ్యం కనిపించనుంది**

**ఇంటర్నెట్‌డెస్క్:** ఎన్నో అద్భుతాలకు నెలవైన ఖగోళంలో ఓ అందమైన దృశ్యం ఆవిష్కృతం కానుంది. సౌరకుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఏప్రిల్ 25న ఈ దృశ్యం కనిపించనుందని సైన్స్ వెబ్‌సైట్ లైవ్‌సైన్స్ వెల్లడించింది. ఏప్రిల్ 25న తెల్లవారుజామునకు ముందు శుక్రుడు, శని, నెలవంక అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడు.. స్మైలీ ఫేస్ ఆకృతిని ప్రతిబింబించనున్నాయి. ఆకాశం నిర్మలంగా ఉంటే..సూర్యోదయానికి ముందు అతికొద్ది సమయం మాత్రమే కనిపించనున్న ఈ దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉంది. తూర్పు దిశగా భూమి లేక సముద్రం.. ఒక రేఖ వద్ద ఆకాశంతో కలుస్తున్నట్టుగా ఉన్నదగ్గర (Eastern horizon) దీనిని చూడవచ్చు. ఆ గీతకు ఎగువన శుక్రుడు, కిందివైపు శని.. ఇంకా కిందికి నెలవంక ఒక దగ్గరకు రానున్నాయి. ఈ రెండు గ్రహాలు నయనాలుగా, నెలవంక చిరునవ్వుతో ఉన్న పెదాలుగా కనిపించనుంది. ఈ వివరాలను అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సోలార్ సిస్టమ్ అంబాసిడర్ బ్రెండా కల్‌బర్ట్సన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశవంతంగా ఉండటంతో వాటిని మామూలుగా వీక్షించవచ్చు. అయితే స్మైల్ ఇమేజ్‌ను చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి. ఆకాశంలో ఎలాంటి మేఘాలు లేకపోతే.. అదే సమయంలో ఈ మూడింటి కింద బుధుడిని చూడొచ్చని మీడియా కథనం పేర్కొంది.

# గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం కూటమి కైవసం



**పెద్దన్న పాత్ర పోషించిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్**

**జీవీఎంసీ మేయర్ పై ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది**

**74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారు**

**రేపు కూటమి మేయర్ అభ్యర్థిని అధికారికంగా ప్రకటిస్తా..**

**అనకాపల్లి ( విశాఖ సమాచారం )** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని ప్రెసైడింగ్ అధికారి అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించారు అని జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద మొట్టమొదటిగా అధికారికంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ మీడియాకు తెలియజేశారు. 74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారు అని న్యాయం ధర్మం గెలిచాయి అన్నారు. నాలుగేళ్ల కాలం పాటు నగరంలో అభివృద్ధి కుంటుపడిందని ఈరోజు మేయర్ పీఠం మీద కూటమి అభ్యర్థి విజయంతో విశాఖ నగరవాసుల ఆకాంక్షలు నెరవేరాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారికంగా కూటమి అభ్యర్థిని ప్రకటిస్తామని తెలియజేశారు. కూటమి పాలనలో విశాఖ నగరం ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. జీవీఎంసీలో అవిశ్వాసం నెగ్గి నగరాభివృద్ధి పాటుపడేందుకు కృషి చేసి ప్రతి కార్పొరేటర్లు కు అభినందనలు తెలియజేశారు. ఏకతాటిపై నిలిచి అవిశ్వాస తీర్మానాన్ని గెలిపించిన కూటమి ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

(మొదటి పేజీ తరువాయి)

లభించనున్నట్లు- వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు- శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయిం తీసుకున్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడండి

(మొదటి పేజీ తరువాయి)

స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు-పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ-డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# పార్టీలో కోటరీ అన్నది లేనేలేదు

(మొదటి పేజీ తరువాయి)

కౌంటర్ ఇచ్చారు.. పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదో రకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలో కోటరీ ఉందా.. లేదా..? అసలు కోటరీ నడిపిందెవరో ఆయనకు తెలియదా..? అని నిలదీశారు.. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అధ్యక్షుడు నాయకులతో, అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు అని స్పష్టం చేశారు. కోటరీ ఉందో లేదో ఆయనకే తెలియాలన్నారు. ఇక, పార్టీ ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పిందఅని ప్రశ్నించారు. నంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పోయానని ఆయనే చెబుతున్నాడు.. అసలు మా పార్టీలో నంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు.. రాబోయే రోజుల్లో కూడా ఉండదని.. మా పార్టీలో 1 నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్ రెడ్డే అని స్పష్టం చేశారు.. కూటమి అధికారంలోకి వచ్చాక మా నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు.. లిక్కర్ స్కామ్ అని భూతద్దంలో పెట్టి చూస్తున్నారు.. భయపెట్టి కొంతమందిని లొంగదీసుకునే కార్యక్రమం చేస్తున్నారని ఆరోపించారు.. అయితే, అన్నింటి పైనా న్యాయపోరాటం చేస్తామని వైవి స్పష్టం చేశారు.. మా హయాంలో ఎలాంటి స్కామ్‌లు జరగలేదన్నారు.

# కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. గుం టూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని హోం మంత్రి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు- ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి... వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా అక్కడ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి చీపురు పట్టారు. పారిశుధ్య సిబ్బందిని అభినందించారు.

# ఎట్టకేలకు విశాఖ మేయర్ పీఠం టీడీపీ కైవసం

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది. ఈ తీర్మానానికి మేయర్ కు వ్యతిరేకంగా 74 మంది సభ్యులు అనుకూలంగా ఓటేయడంతో, పీఠం కూటమి చేతికి చేరిపోయింది. మేయర్ హోదా నుంచి వెంకట హరి కుమారి తప్పక తప్పే పరిస్థితి ఏర్పడింది. మేయర్ స్థానం టీడీపీ కైవసం చేసుకోవడం ఖాయమనే అంచనాలు బలపడుతున్నాయి. కాగా, కొత్త మేయర్ అభ్యర్థిగా శ్రీనివాసు పేరును పరిశీలిస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

# వచ్చే మంగళవారం వయోవృద్ధుల ఆట - పాట

మొదటి కార్యక్రమం దిగ్విజయంగా జరిగిందని 380 మంది సీనియర్ సిటిజన్లు చక్కగా ఆనందించారని ఆయన తెలిపారు. రెండవ విడత నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కూడా వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ వ్యవస్థాపకులు రమాప్రభ, విశాఖ సమాచారమ్ దినపత్రిక సహాయ సహకారాలు అందిస్తున్నాయని, అలాగే ఉపకార ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన స్పాన్సరర్ గా వ్యవహరిస్తుందని డా.జోష్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నేరుగా జిల్లా కోర్టు ఎదురుగా గల అల్లూరి విజ్ఞాన కేంద్రం ప్రాంగణానికి విచ్చేసి రిజిస్టర్ చేసుకొని కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా డా. జోష్ కోరారు.

# నేటి నుంచి జీవీఎంసీకి మంచి రోజులు

**వైసీపీ అరాచకాలు భరించలేకనే కార్పొరేటర్లు మేయర్ పై తిరుగుబాటు**

**ఈ విజయంతో విశాఖ నగరవాసుల ఆకాంక్షలు నెరవేరాయి**

**గత వైసీపీ పాలనలో జీవీఎంసీలో జరిగిన అభివృద్ధి శూన్యం**

**విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**విశాఖ, విశాఖ సమా చారమ్ :** జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాసం నెగ్గిన సందర్భంగా కూటమి కార్పొరేటర్లకు అభినందనలు. జీవీఎంసీలో వైసీపీ అరాచకాలు భరించ లేకనే కార్పొరేటర్లు మేయర్ పై తిరుగుబాటు జెండా ఎగరేసారు. అవిశ్వాసం నెగ్గి నగరాభివృద్ధి పాటుపడేందుకు కార్పొరేటర్లు పాటుపడ్డారు. గత వైసీపీ పాలనలో జీవీఎంసీలో జరిగిన అభివృద్ధి శూన్యం. విశాఖ మహా నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. ఈ విజయంతో విశాఖ నగర వాసుల ఆకాంక్షలు నెరవేరాయి. జివిఎంసికి మంచి రోజులొచ్చాయి. కూటమి పాలనలో విశాఖను మరింత అభివృద్ధి చేస్తాం అని విశాఖ జిల్లా ఇన్‌ఛార్చి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# బారువా తీరంలో తాబేళ్ల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణ కార్యకర్తలకు ప్రత్యేక అనుభూతిని పరిచయం చేశారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**సాగర తీరంలో పండుగ సందడి**

ఫ్రమ్ షోర్ టూ సీ - ఏ జర్నీ టూ సెలెబ్రేట్ అనే స్ఫూర్తిదాయక నినాదంతో బీచ్ లోపల ఆటలు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతరించిపోతున్న ఒలివ్ రిడ్లీ తాబేళ్ల ప్రాముఖ్యతను ప్రజా ప్రతినిధులు అధికారులు వివరించారు. ఈ ఉత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని భావితరాలకు అందించే అడుగని జీవావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సంప్రదాయ పడవ పోటీల్లో లోకల్ మత్స్యకారులు నైపుణ్యాన్ని చాటుకున్నారు. బీచ్ వాలీబాల్ పోటీలు ఉత్సాహాన్ని నింపాయి. తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు తీరంలో ప్లాస్టిక్ కవర్లు, చెత్తను సేకరించి ప్లాస్టిక్ రహిత సముద్రతీరంగా తీర్చిదిద్దాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు.

## పడవలో మంటలు చెలరేగి 145 మంది మృతి

**కిన్షాసా :** పడవలో మంటలు చెలరేగి దాదాపు 145 మంది మృతి చెందారు. ఈ విషాదకర ఘటన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డిఆర్‌సి)లో జరిగింది. మంగళవారం ఈక్వేటర్ ప్రావిన్స్ రాజధాని ఎంబండకా సమీపంలో విస్తారమైన కాంగో నదిపై ప్రయాణించడానికి వందలాది ప్రయాణీకులు చెక్క పడవలో ఎక్కారు. అయితే ఆ పడవలో ఇంధనం వల్ల మంటలు చెలరేగాయి. వెంటనే పడవ బోల్తాపడింది. దీంతో అందులోని ప్రయాణీకులు నదిలో పడి మృతి చెందారు. ఈ ప్రమాదంలో 143 మంది చనిపోగా పలువురు గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు.

# 4 వసంతాల మేయర్ పదవి సంతృప్తినిచ్చింది

**ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగింది**

**సహకరించిన విశాఖ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు.**

**విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం నా అదృష్టం**


**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** మహా విశాఖ నగరపాలక సంస్థకు నాలుగు వసంతాలపాటు మేయర్ గా పదవిని బాధ్యతతో నిర్వర్తించినందుకు, విశాఖ నగర ప్రజలకు సేవలను, సంక్షేమ పథకాలను అందించినందుకు, మౌలిక సదుపాయాలను కల్పించినందుకు చాలా సంతృప్తినిచ్చిందని , సహకరించిన విశాఖ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలును విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి కార్పొరేటర్ కు సమదృష్టితో మనస్ఫూర్తిగా నిధులు కేటాయిస్తూ విశాఖ అభివృద్ధికి కృషి చేశానని, ఈ 4 సంవత్సరాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించామని , కరోనా వ్యాప్తి సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపామన్నారు. ముఖ్యంగా అడివి వరం నుండి గోశాల రోడ్డు, జగదాంబ నుండి పూర్ణ మార్కెట్ పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లు, "బస్ బే" లు, జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి చేపట్టడం జరిగిందని. నేడు నాకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి కార్పొరేటర్ కు తెలుసని వారికి నిధులు కేటాయింపులో ఎటువంటి వివక్షతను చూపలేదని అలాగే నాలుగు సంవత్సరాల ఒక నెలపాటు మేయర్ క్యాంప్ కార్యాలయం నా సొంత భవనాన్ని వినియోగించుకున్నందున కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని , అలాగే విశాఖ నగరం మరో ఢిల్లీ కాకూడదని ఉద్దేశంతో విశాఖ నగరం కాలుష్యానికి గురికాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తూ ప్రతి సోమవారం తమ సొంత వాహనాన్ని వదిలి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కి రావడంతో పాటు జీవీఎంసీ ఉద్యోగులను కూడా వారి వాహనాలను వదిలి వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. జీవీఎంసీ మేయర్ గా తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును తిరిగి జీవీఎంసీకి అప్పజెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తూ,నగర ప్రజలకు ఎన్నో సేవలను అందించిన సంతృప్తిని ఆశ్వాదించే భాగ్యానికి నోచుకోకుండా , అన్ని వార్డుల్లో కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులను మేయర్ గా మంజూరు చేసిన నాకు నేడు మేయరు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తీరు ఎంతో కలచి వేసిందని, ఆవేదనకు లోనయ్యానని ఆమె విషాదాన్ని వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నేను విశాఖ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు నాలుగు వసంతాల కాలంలో విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యమై నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశానని, దేశంలోనే విశాఖ నగరం గర్వించేలా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎన్నో ర్యాంకులు సాధించామని అందుకు ఇప్పటివరకు సహకరించిన నగర ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు పార్టీ పెద్దలకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వారికి, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వారికి,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ వారికి, కురసాల కన్నబాబు వారికి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, రిపోర్టర్లకు, కెమెరామెన్లకు, మరీ ముఖ్యంగా నా విశాఖ నగర ప్రజలుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ మేయర్ గా సెలవు తీసు కుంటున్నాని నగర మేయర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాసం తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో నగర మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ నగర మేయర్ పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారని, ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు 11



మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారన్నారు, ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడ మైనదని, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారన్నారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగా గానీ లేరన్నారు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదిండమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను

2nd pages.qxd 4/19/2025 8:31 PM Page 3



# స్నేక్ క్యాచర్స్‌కి ఆర్థిక సహాయం



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలంలో గల తారువా గ్రామానికి చెందిన మాజీ సైనికుడు టిడిపి కార్యకర్త అల్లు శ్రీనివాసరావు దేవరాపల్లి పని నిమిత్తం వస్తుండగా దేవరపల్లి కరెంటు సబ్ స్టేషన్ దగ్గరలో ఉన్న సబ్బవరపు కల్లాల వద్ద గిరినాగును చూసి స్నేక్ క్యాచర్స్కు సమాచారం అందించడంతో వాళ్లు అక్కడికి వచ్చారు వాళ్లతో పాటు మాజీ సైనికుడు అల్లు శ్రీనివాసరావు ఎంతో ధైర్య సాహసంతో వాళ్లకు సహాయం చేసి చాకచక్యంగా ఆ గిరినాగును పట్టుకున్నారు. ఈయన ధైర్యసాహసాలకు పలువురు మెచ్చుకున్నారు.

# పాస్‌పోర్టు పోయినది

ముమ్మిడివరపు తరుణ్ అనే నేను విశాఖపట్నం తాలూకా పీఎం పాలెంలో నివసించుచున్నాను. నా పాస్‌పోర్టు ఇల్లు మారే సమయంలో కనబడకుండా పోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

**పాస్‌పోర్టు నెం. జెడ్4066041**

**అడ్రస్ : సిరి హైట్స్, ఫ్లాట్ నెం. 404**

**ఫోన్ నెం. 9505000204, పీఎం పాలెం.**

**క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించవలసిన**

**ఫోన్ నెం. 95535 74250**

# ఖాళీ అవుతున్న ఆశ్రమ పాఠశాలు!

**పెట్టెలు పట్టుకొని ఇంటి బాట పడుతున్న విద్యార్థిని విద్యార్థులు**

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** వేసవి సెలవులు ప్రకటించిన తేదీ కంటే వారం రోజుల్లో ముందుగానే జి మాడుగుల మండలంలోని ఆశ్రమ పాఠశాలలు (విద్యార్థిని విద్యార్థులు ఇళ్లకు వెళ్ళిపోతున్నాడంతో) ఖాళీ అవుతున్నాయి. ప్రభుత్వము పాఠశాలలకు ఈ నెల 23నుంచి సెలవులు ప్రకటించింది. కానీ జిమాడుగుల మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలోని పాఠశాల లోని విద్యార్థులకు చాలామందికి ముందుగానే వేసవి సెలవులు వచ్చేసాయా. చాలా వరకు పాఠశాల లో విద్యార్థులు లను తల్లి దండ్రులు వచ్చి తమ వెంట ఇళ్లకు తీసుకోని వెళ్లిపోతున్నారు. దీంతో చాలా వరకు ఆశ్రమపాఠశాల లు ఖాళీ అయనట్లు తెలుస్తుంది. సెలవులకు ఇంకా వారం రోజులు గడుపు ఉన్న తల్లిదండ్రులు వస్తే ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను వారి వెంట ఎలా పంపిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయమే మండల గిరిజన సంక్షేమ శాఖ విద్యాశాఖ అధికారి ( ఏ టి డబ్ల్యూ ఓ ) వివరణ కొరకు ప్రయత్నించగా ఆయన ఆయన అందుబాటులో లేరు. పాఠశాల నుంచి ఇళ్ళకి వెళ్ళిపోతున్న విద్యార్థిని విద్యార్థుల పరిస్థితి పై ఉన్నతాధికారులు ఏం చేస్తారు? మరి వేచి చూడాలి.

# జిల్లా కలెక్టర్‌తో జాతీయ వాష్ నిపుణులు భేటీ



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తో, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత ఆధ్వర్యంలో, జాతీయ వాష్(నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత) నిపుణులు సుధీర్‌కుమార్ బండారీ, సౌమేంద్ర రంజన్ గంగూలి శనివారం భేటీ అయ్యారు. జిల్లాలోని తమ క్షేత్రస్థాయి పరిశీలనాంశాలను కలెక్టర్‌కు వివరించారు.

జాతీయ జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ వాష్ నిపుణులిద్దరూ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. వారు స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి రెండు బృందాలుగా, ఎస్‌కోట నియోజకవర్గంలోని చందులూరు, జాకేరు, దెందేరు, కింతలపాలెం, మూలబొడ్డవర, పెదఖండేపల్లి, వెల్దాం, దాంపురం గ్రామాల్లో, బాడంగి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని త్రాగునీటి పథకాలు, నిర్వహణను పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని నీరు మరియు పారిశుధ్య కమిటీలు, నీటి నాణ్యతా కమిటీలతో సమావేశమయ్యారు. తాము గుర్తించిన అంశాలను కలెక్టర్ కు వివరించారు. నీటి సరఫరా, పారిశుధ్యం మరింత మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. డిఈలు ఢిల్లీశ్వర్రావు, యడ్ల గోవిందరావు, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

# వీకేపీసీపీఐఆర్ 2041 బృహత్తర ప్రణాళికను అమలు చెయ్యాలి

## వీకేపీసీపీఐఆర్ వైస్ చైర్మన్ కె.ఎస్ విశ్వనాధన్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం కాకినాడ పెట్రోకెమికల్ మరియు పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ్య పట్టణ అభివృద్ధి సంస్థ (వీకేపీసీపీఐఆర్ ) 2041 బృహత్తర ప్రణాళిక ను సంబంధిత అధికారులు సమానవ్యం చేసుకొని అమలు చెయ్యాలని వీకేపీసీపీఐఆర్ యుడిఎ వైస్ చైర్మన్ కె ఎస్ విశ్వనాధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వీకేపీసీపీఐఆర్ 2041 బృహత్తర ప్రణాళిక అవగాహనా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృహత్తర ప్రణాళిక ముఖ్యమైన సమస్యలు పరిశ్రమలు, రోడ్లు, పోర్టుల ను కలుపుతూ అభివృద్ధి చర్యలు కోసం కావాల్సిన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నివాసిత ప్రాంతాలు, నీటి వనరులు, ప్రభుత్వ భూమి వివరాలు లీ అసోసియేట్ సౌత్ ఏసియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి బృహత్తర ప్రణాళిక లో పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జహన్వి , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు, పి సి పి ఐ ఆర్ ప్రణాళిక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి శామ్యూల్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పిల్లలు, గర్భిణీలకు ప్రమాదం

- వాటిని శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయడం ముఖ్యం
- స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జోనల్ ప్రత్యేక అధికారి బి.రాజశేఖర్
- నగరంలో ఇ-వ్యర్థాలపై ర్యాలీ, ప్రతిజ్ఞ



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమని ఉత్తరాంధ్ర జిల్లాల ప్రత్యేక అధికారి, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. ఈ వ్యర్థాలను సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే రసాయనాలు పిల్లలు, గర్భిణీలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయని చెప్పారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయ విధానంలో తొలగించనట్లయితే వాటి నుంచి వెయ్యి రకాల ప్రమాదకర రసాయనాలు వెలువడతాయని, వాటిని పీల్చిన గర్భిణీలకు, వారి గర్భంలోని శిశువుకు ఇవి ఎంతో హానికలిగిస్తాయన్నారు. ప్రజల్లో ఇ-వ్యర్థాల పై అవగాహన తక్కువగా వుందని, ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇ-వ్యర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వాటిని సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మూడో శనివారం సందర్భంగా నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఇ-వ్యర్థాలపై నగరంలో శనివారం నిర్వహించిన ర్యాలీలో జోనల్ ప్రత్యేక అధికారి బి.రాజశేఖర్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ పాల్గొన్నారు. పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి కోట వరకు నిర్వహించిన ర్యాలీలో వారు విద్యార్థులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతరం కోట వద్ద విద్యార్థులు, మహిళలతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి బి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగుతున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇ-వ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాల్లో ఉత్పత్తి అయిన ఇ-వ్యర్థాలను అభివృద్ధి చెందుతున్న దేశాల్లోకి ఓడల ద్వారా పంపిస్తున్నాయని ఇది ఎంతో ఆందోళనకరమన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు.

మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కోట వద్ద ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కౌంటర్‌ను ప్రత్యేక అధికారి పరిశీలించారు. వాటిని ఎక్కడకు తరలించేదీ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, మునిసిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఆర్.డి.ఓ. కీర్తి, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. బి.బి.సరిత తదితరులు పాల్గొన్నారు.

**పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ప్రత్యేక అధికారి**

జిల్లాలో ఒక రోజు పర్యటన నిమిత్తం శనివారం విజయనగరం చేరుకున్న జోనల్ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ ముందుగా జిల్లాపరిషత్ అతిథిగృహానికి చేరుకున్నారు. అక్కడ జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని దర్శించారు. ఆలయం వద్ద కార్యనిర్వహణ అధికారి కె.ఎన్.వి.డి.వి. ప్రసాదరావు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

# గాయత్రి విద్యా పరిషత్ లో ఘనంగా "ఎత్నో ఫ్యూజన్ 2025"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** గాయత్రి విద్యాపరిషత్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభా పాటాలను వెలికి తీసుకొని రావాలనే లక్ష్యంతో "జీవిపి కళా కౌముది" అనే సాహిత్య సాంస్కృతిక క్లబ్ ఆవిష్కరించబడింది. ప్రతీ సంవత్సరం రెండు సార్లు కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. ఈరోజు గాయత్రి విద్యా పరిషత్ ఎం.వి.పి సభా మందిరంలో జరిగిన ఎత్నో ఫ్యూజన్ 2025 జి.వి.పి కళా కౌమది ఆధ్వర్యంలో విద్యారులు తమనృత్యాలు,పాటలతో రంగుల హరివిల్లుగా కార్యక్రమం నిర్వహించారు.

ప్రహర్ ధరతో కార్యక్రమం ఆరంభమైంది. జ్యోతి ప్రజ్వలనం అనంతరం ఆచార్య కె. యస్. బోస్ కళాశాల ప్రిన్సిపాల్ గారు తమ ప్రారంభ ఉపన్యాసంలో రంగు రంగుల సంప్రదాయ దుస్తులలో మన సంస్కృతి కి ప్రతిబించేలా ,ప్రకాశిస్తున్న విద్యార్థులను ఆశీర్వదిస్తూ వారి సాంస్కృతిక నైపుణ్యం ప్రశంసనీయ మయినదని అన్నారు. తరువాత శ్రీ డి. గిరిధర గారు, డైరెక్టరు పి.జి. కోర్సుల వారు మాట్లాడుతూ ప్రణాళికతో కూడిన కార్యదీక్ష, క్రమశిక్షణ విద్యార్థులలోని అంతర ప్రతిభను ఆవిష్కరించడానికి దోహదపడుతుందని విద్యార్థులను అభినందించారు. ఆచార్య ప్రగడ రాజ గణపతి గారు, సభ్యులు గాయత్రి విద్యా పరిషత్, సంస్కృతి మరియు భారతీయ కళల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకొని సంపూర్ణ వికాసం పొందాలని తెలియజేస్తే ,శ్రీ డి కామేశ్వరరావు, సభ్యులు గాయత్రి విద్యా పరిషత్, ఇటువంటి సంప్రదాయమైన కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగు పరుచుకుంటూ అన్ని విధాల వికాసాన్ని పొందాలని తెలియజేస్తూ ఆశీస్సులు అందజేశారు.తరువాత డాక్టర్ వారణాసి వెంకటేశ్వర శర్మ. డిప్యూటీ డైరెక్టర్, సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ హ్యూమన్ అండ్ స్పిరిట్యువల్ వాల్యూస్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువు కే పరిమితం కాకుండా సంప్రదాయం . ఉట్టిపడే సంగీతం, నృత్యం, అభినయం ఇత్యాదులపై పట్టుసాధించినపుడే వ్యక్తిత్వవికాసం సాధ్యమవుతుందని తెలియచేసారు.. విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు గీతాలు మరియు ఇతని ఎత్నిక్ వాక్ మొదలైన కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ విభాగ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్యామల ,డాక్టర్ అనిత, కుమారి లయ, శ్రీమతి బాల గాయత్రి ,డాక్టర్ ఓరగంటి ప్రకాష్ ఇతర విభాగ అధ్యక్షులు, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

## ఇ-వ్యర్థాల తొలగించే కార్యక్రమాలు చేపట్టిన అధికారులు, ఉద్యోగులు




**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో అధికారులు, ఉద్యోగులు మూడో శనివారం సందర్భంగా తమ కార్యాలయాల్లో స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నెలను ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు అంశంతో చేపడుతున్నందున అన్ని కార్యాలయాల్లో పనిచేయకుండా వృథాగా వున్న ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను సేకరించి ఇ-వ్యర్థాలను సేకరిస్తున్న నగరపాలక సంస్థకు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా కార్యాలయాల్లో పనిచేయకుండా వున్న కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఒకచోటకు చేర్చి అందజేసేందుకు చర్యలు చేపట్టారు.

కలెక్టర్ కార్యాలయంలో ఇ-వ్యర్థాల తొలగింపు ప్రక్రియను జిల్లా రెవిన్యూ అదికారి ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని పలు శాఖల అధికారులు, ఉద్యోగులు చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో డి.ఆర్.ఓ. ఇ-వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తామంటూ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ, ఏ.ఓ. దేవ్ ప్రసాద్, పలు విభాగాల పర్యవేక్షకులు, రెవిన్యూ, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

**సమాచార శాఖలో ఇ-వ్యర్థాల తొలగింపు**

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లోని సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో స్వచ్ఛ కార్యక్రమాలను చేపట్టారు. జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్ నేతృత్వంలో సిబ్బంది అంతా ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయ ఆవరణను శుభ్రపరచి ఇ-వ్యర్థాలను సేకరించారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర నోడల్ అదికారి ఎం.మల్లేశ్వరరావు, డివిజనల్ పి.ఆర్.ఓ. జానకమ్మ, ఏ.వి.ఎస్. డి.సత్యనారాయణ, ఏ.ఇ. శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వతంగా ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలు

- పరిసరాల పరిశుభ్రత నిరంతర కార్యక్రమం కావాలి
- జిల్లా ప్రత్యేకాధికారి అహ్మద్‌బాబు
- పిఏసిఎస్, పిహెచ్‌సి తనిఖీ



**ఎస్.కోట, గంట్యాడ (విజయనగరం), (విశాఖ సమాచారమ్):-** ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాలను శాశ్వతంగా ఏర్పాటు చేయాలని జిల్లా ప్రత్యేకాధికారి అహ్మద్‌బాబు కోరారు. మానవాళికి ఎంతో నష్టం చేకూర్చే ఈ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన శనివారం జిల్లాలో పర్యటించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ఎస్.కోట మండల కేంద్రంలో జరిగిన ఈ వేస్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అక్కడి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్‌తో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులతో ముచ్చటించారు. వారి ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని పరీక్షించారు. పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అక్కడినుంచి గ్రామ సచివాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అహ్మద్ బాబు మాట్లాడుతూ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నెలలో ఒకరోజుకే పరిమితం కాకుండా, నిరంతరం కొనసాగించాలని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రతీనెలా మూడో శనివారం నిర్వహిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో నిరంతరం నిర్వహించాలని చెప్పారు. దేశంలో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోనే 97 శాతం మందికి స్మార్ట్ ఫోన్లు ఉన్నాయని, దానికి తగ్గట్టుగానే పనిచేయని ఫోన్లు కూడా ఉంటాయని తెలిపారు. వాటిని శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికోసం ప్రతీగ్రామంలో శాశ్వతంగా ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వాటికి అనుగుణంగా జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో కూడా సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా పర్యావరణానికి హానిచేసే ప్లాస్టిక్ వ్యర్థాలపై కూడా దృష్టి పెట్టాలని కోరారు.

ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ, విజన్ 2047లో భాగంగా తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతోపాటు స్వచ్ఛాంధ్ర, ఆరోగ్యాంధ్ర సాధనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతీఒక్కరూ భాగస్వాములై, మన ఇంటిని, మండలాన్ని, నియోజక వర్గాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అందరిచేతా స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌కోటలో కలుషితమైన జగ్గ చెరువు, రాజచెరువులను బాగుచేయించాలని ప్రత్యేకాధికారికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాల్లో జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, తాహసీల్దార్ అరుణకుమారి, ఎపిడిఓ సతీష్, ఈఓపిఆర్‌డి లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


**బ్యాంకుల తరహాలో పిఏసిఎస్‌లు**

దాదాపు బ్యాంకుల మాదిరిగానే పిఏసిఎస్‌లను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని జిల్లా ప్రత్యేకాధికారి అహ్మద్ బాబు చెప్పారు. పిఏసిఎస్‌ల కార్యకలాపాలు, రసీదులను తెలుగులోనే ఇవ్వాలని, ఈ మేరకు సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉందని, దానిని వినియోగించుకోవాలని చెప్పారు. ఎస్‌కోట పిఏసిఎస్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, లావాదేవీలను పరిశీలించారు. సిబ్బంది పనితీరు, రికార్డుల నమోదు, కార్యకలాపాలపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. లావాదేవీలన్నీ ఆన్‌లైన్లోనే నిర్వహించాలని ఆదేశించారు. సభ్యులకు తెలుగులోనే రసీదులను అందజేయాలని సూచించారు. పిఏసిఎస్‌లకు సంబంధించి త్వరలోనే మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రతీ సభ్యుడికి తప్పనిసరిగా పాస్‌బుక్, కిట్‌లను అందజేయాలని ఆదేశించారు. ప్రతీ సభ్యుడికీ ఈకెవైసి పూర్తి చేయాలని, త్వరలో మెంబర్షిప్ డ్రైవ్‌ను నిర్వహిస్తామని తెలిపారు. సిబ్బంది అంకితభావంతో పనిచేసి, ప్రజల నమ్మకాన్ని పొందాలని కోరారు.

**వైద్య సేవలు మెరుగుపడాలి**

**గంట్యాడః** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న సేవలను మరింత మెరుగు పర్చాలని జిల్లా ప్రత్యేకాధికారి అహ్మద్‌బాబు కోరారు. గంట్యాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. మందులు ఇచ్చే గది, లేబరేటరీ, స్టాక్ రూమ్ రికార్డులను పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు. ప్రభుత్వం అత్యంత ఖరీదైన మందులను, ఆధునిక పరికరాలను ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉంచిందని చెప్పారు. వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా రోగులకు మరింత మెరుగ్గా సేవలను అందించాలని కోరారు. మందులు పాడైపోయి వృధా కాకుండా, వాటిని సకాలంలో వినియోగించాలని సూచించారు. ప్రయివేటు ఆసుపత్రులు, ల్యాబరేటరీలు మూతపడి, కేవలం ప్రభుత్వ ఆసుపత్రిపైనే ఆధారపడే స్థాయికి సేవలను విస్తరించాలని కోరారు. సిజేరియన్లు కాకుండా సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. సిసి కెమేరాలను మరమ్మతు చేయించాలని వైద్యాధికారులను ఆదేశించారు. చిన్నపిల్లల వైద్యుడి పోస్టును మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

తనిఖీలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఎంఅండ్‌హెచ్ఓ జీవనరాణి, జిల్లా మలేరియా అధికారి మణి, ఎంపిడిఓ రమణమూర్తి, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కోవిడ్ అనంతర గుండెపోటుకు ఏస్పిరిన్‌తో చెక్

ప్రాణాంతకమైన కోవిడ్ పీడ ముగిసిన తర్వాత, పూర్తి ఆరోగ్యంతో చలాకీగా వుండే కొందరు కోవిడ్ బాధితులు... గుండెపోటుతో కుప్పకూలి, అక్కడికక్కడే చనిపోవడం తరచుగా చూస్తున్నాం, వింటున్నాం. ప్రస్తుతం తమ బంధువులు, స్నేహితులు, తెలిసిన వారిలో ఎవరో ఒకరు గుండెపోటుకు గురై చనిపోవడం అందరికీ అనుభవమే. గతంలో గుండెపోటుతో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చేరడం, స్టెంట్స్ అవసరం కావడం, ఇంకా ఇబ్బందికరం అయితే బైపాస్ సర్జరీ... ఇలా ఉండేది. ప్రస్తుతం తక్షణ మరణాలను గురించి వింటున్నాం.

కోవిడ్ ఒక పెద్ద తుఫాన్ లా ప్రపంచాన్ని కుదిపేసింది. కోవిడ్‌తో సహా ఏ తరుణ (ఎక్యూట్) వ్యాధి అయినప్పటికీ, వృద్ధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారిని కూడా త్వరగా చావుకు దగ్గర చేస్తుంది. సాధారణ పరిస్థితులలో ఒక సంవత్సరం, రెండేళ్లు లేదా అంతకుమించి కాలం వరకు జీవించగలిగే దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు... కోవిడ్ వంటి ప్రపంచ పీడ (పాండెమిక్) కాలంలోనే చనిపోతారు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాల కాలం మరణాలు, సగటు కన్నా తక్కువగా ఉంటాయి. గత శతాబ్దపు స్పానిష్ ఫ్లూ ప్రపంచ పీడ తరువాత కొన్ని సంవత్సరాల పాటు మరణాలు తగ్గాయి.

అయితే కోవిడ్ తరువాత, ప్రస్తుతం మరణాలు కోవిడ్ ముందు కాలం సగటు మరణాలతో పోల్చి చూసినప్పుడు చాలా ఎక్కువగా వున్నాయి. కోవిడ్ కాలంలో వైద్యం అందని దీర్ఘ కాలిక జబ్బుల తోనే కాకుండా గతంలో ఏ జబ్బులూ లేనివారు కూడా అధిక సంఖ్యలో మరణించడం గమనిస్తున్నాం. యూరోప్ లోని అన్ని దేశాలలో కోవిడ్ ముందటి సగటుతో పోల్చితే, దాదాపు 6 నుండి 16 శాతం మరణాలు అధికంగా నమోదయ్యాయి. అదేవిధంగా అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలలో కూడా కోవిడ్ పీడ తర్వాత అదనపు మరణాలు సంభవిస్తున్నాయి. వీటిలో అధిక శాతం గుండె జబ్బు మరణాలు. ఇటీవల కాలంలో 20 - 44 సంవత్సరాల మధ్య వయసుగల వారిలో గుండె సంబంధిత జబ్బులు దాదాపు 30 శాతం మేరకు పెరిగాయని అమెరికాలోని లాస్ ఏంజిల్స్ కౌంటీ అధికారులు ప్రకటించారు.

ప్రపంచ విఖ్యాత వైద్య జర్నల్ 'ద లాన్సెట్', 'ది ఎకనామిస్ట్' పత్రికల లోతైన పరిశోధన మేరకు 2020, 2021, 2022 కోవిడ్ మూడు సంవత్సరాల కాలంలో అంతకు ముందు సంవత్సరాల సగటుతో పోల్చితే, ప్రపంచవ్యాప్తంగా గరిష్టంగా రెండున్నర కోట్ల మంది అధికంగా చనిపోయారు. వీరిలో 70 లక్షల మంది కోవిడ్ తో చనిపోయారు. మిగిలిన కోటి 80 లక్షల మంది కోవిడ్ సమయంలో ఇతర వైద్య చికిత్సలు అందని కారణంగానూ, కోవిడ్ తర్వాత మరికొన్ని జబ్బులతోనూ చనిపోయారు. 2021 చివరిలో ఒమిక్రాన్ రకం కొరోనావైరస్ రాకతో కోవిడ్ పీడ తీవ్రత బాగా తగ్గిపోయింది. అప్పటి నుండి కోవిడ్ వల్ల మరణాలు తగ్గిపోయాయి. అయినా 2022 నుండి కూడా మరణాలు అధికంగా నమోదు అవుతున్నాయి. వీటిలో అత్యధిక భాగం గుండె జబ్బు మరణాలే.

2022 ఫిబ్రవరిలో విఖ్యాత శాస్త్రీయ జర్నల్ 'నేచర్' లో ప్రకటించిన అధ్యయనంలో, తేలికపాటి కోవిడ్ బారిన పడి బయటపడ్డ వారిలో కూడా గుండె సంబంధ అనారోగ్యాలు, మరణాలు చాలా పెరిగాయి అని తెలిపింది. కోవిడ్ జబ్బులో సంభవించే గుండె వాపు (మయోకార్డైటిస్) మూలంగా రోగులు గుండెపోటు, గుండె అవలయ (ఎర్రిత్మియా), ఊపిరితిత్తుల్లోనూ, మెదడు వంటి ఇతర అవయవాలలోనూ రక్తం గడ్డ కట్టడం వంటివి వైద్యశాస్త్రం గమనించిన విషయాలు.

గుండె రక్త నాళాలలో చేరిన ప్లాక్ పగలడం లేదా గాయపడటం మూలంగా రక్తం గడ్డ కట్టి నాళాన్ని పూడ్చి వేస్తుంది. దాంతో తదుపరి గుండె భాగానికి రక్తం సరఫరా ఆగిపోవడం వల్ల సాధారణంగా గుండె పోటు సంభవిస్తుంది. కోవిడ్ జబ్బులో రక్తం గడ్డ కట్టే ప్రక్రియ ప్రేరేపితం అవుతున్నది. కోవిడ్ జబ్బుకు కారణమైన కొరోనావైరస్ దాదాపు అందరు పేషెంట్లలో 10 నుండి 20 రోజులలో మరుగు అవుతుంది. వైరస్ కలుగజేసిన ఇన్ ఫ్లమేషన్ డ్యామేజీ మూలంగా దీర్ఘకాలపు సమస్యలు తలెత్తుతున్నాయి .

గడిచిన కొన్ని దశాబ్దాల కాలంలో గుండె పోటుకు గురికాకుండా ఏస్పిరిన్ వినియోగం మూలంగా పదుల కోట్ల మంది రక్షణ పొందారు. ఏస్పిరిన్ యొక్క పనితనమూ, భద్రత సందేహాలకు అతీతంగా రుజువైంది. రక్తపోటు, డయాబెటిస్, మెదడు స్ట్రోక్, గుండెపోటు, అధిక కొలస్టెరాల్ తో సహా అనేక ఆరోగ్య సమస్యలలో ఏస్పిరిన్ సంవత్సరాల తరబడి, దశాబ్దాల తరబడి... ఇంకా చెప్పాలంటే జీవించినంత కాలమూ చాలామంది పేషెంట్లలో వాడతారు.

కాకినాడకు చెందిన ప్రముఖ సాంక్రమిక వ్యాధుల నిపుణులు డాక్టర్ యనమదల మురళీకృష్ణ 2021 ఏప్రిల్ లో కోవిడ్ డెల్టా వేవ్ ఉధృతంగా వున్న సందర్భం నుండి తేలికపాటి కోవిడ్ కి ఏస్పిరిన్ వాడకాన్ని సూచించారు. గత ఏడాది ఫిబ్రవరి 21 న మంత్రి గౌతమ్ రెడ్డి గుండెపోటుకి గురై ఆకస్మికంగా మృతి చెందిన నాటి నుండి గుండె జబ్బులకు కోవిడ్ కూడా ఒక రిస్క్ ఫ్యాక్టర్ గా భావించి, ఏస్పిరిన్ వాడటం ద్వారా గుండెపోటు బారి నుండి రక్షణ పొందవచ్చునని సూచిస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో జన బాహుళ్యానికి విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. కోవిడ్ కాలంలో ఆక్సిజన్ సాచురేషన్ పెంచుకోవడానికి ప్రోనింగ్ (బోర్ల పడుకొని శ్వాస తీసుకోవడం) విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లక్షలాది మందికి భరోసాగా నిలిచారు.

డాక్టర్ మురళీకృష్ణ ఎయిడ్స్ చికిత్సలోమూడు ఔషధాలు బదులుగా రెండు మందుల కాంబినేషన్ ని రెండు దశాబ్దాల క్రితమే సూచించగా, ప్రస్తుతం అది ప్రామాణిక మార్గదర్శకాలలో చేరింది.

ఏస్పిరిన్ చాలా సురక్షితమైనది. డిస్ప్రిన్, అనాసిన్ పేరిట అందుబాటులో వున్న మాత్రలో 325 మిల్లీగ్రాములు ఏస్పిరిన్ ఉంటుంది. కడుపులో అల్సర్లు, రక్తస్రావం ఇబ్బందులు ఉన్నవారికి మాత్రం ఏస్పిరిన్ వాడరాదు. ఒక మోస్తరు నుండి ఎక్కువ తీవ్రమైన కోవిడ్ బారిన పడి, కోలుకున్న వారు తక్కువ మోతాదు అనగా 75 మిల్లీగ్రాముల ఏస్పిరిన్ మాత్ర ఒకటి మధ్యాహ్నం భోజనం తర్వాత కనీసం రెండు సంవత్సరాల పాటు వాడటం అన్ని విధాలా శ్రేయస్కరం. ప్రాణాంతకమైన తరుణ వ్యాధుల చికిత్సలో పరిశోధన ఫలితాల గురించి ఎదురు చూడకుండా, ఆయా వైద్య రంగ నిపుణుల మార్గదర్శకాలతో చికిత్స సాగుతుంది. రెమ్‌డెస్విర్, మోల్ నూపిరావిర్, నిర్మాట్రెల్విర్, డెక్సామిథసోన్ వంటి మందులను పరిమితమైన పరిశోధనలతోనే నిపుణుల సూచనలతో కోవిడ్ చికిత్సలో విస్తృతంగా వాడి అనేక లక్షల మందిని కాపాడారు. కాగా కోవిడ్ యొక్క దీర్ఘకాలిక దుష్పరిణామాల నుండి ఉపశమనానికి వైద్య పరిశోధనలు సంప్రదాయ పద్ధతిలో దీర్ఘకాలం కొనసాగుతూ ఉన్నాయి. అయితే గుండెపోటు నివారణకు ఇప్పటికే ఉన్న మార్గదర్శకాలను ఉపయోగించుకోవడానికి ఇప్పుడిప్పుడే కొందరు నిపుణులు ముందుకొస్తున్నారు.

కోవిడ్ తర్వాత గుండెపోటులో, గుండె రక్తనాళాల (కొరోనరీ ఆర్టెరీస్)లో అడ్డు (ఎథెరోస్క్లెరోటిక్ ప్లాక్) లేకుండా ఉండటం అధికంగా గమనించారు. ఈ రకం 'మయోకార్డియల్ ఇన్ఫార్ క్షన్ విత్ నాన్ అబ్‌స్ట్రక్టివ్ కొరోనరీ ఆర్టెరీస్' (మినోకా) అనేది గతంలో దాదాపు 5% ఉండగా, కోవిడ్ బాధితులైన గుండెపోటు రోగులలో... మహిళల్లో 35% గానూ పురుషుల్లో 18 శాతం గాను గమనించారు. వీరిలో రక్తం అతి చిన్న గడ్డలు కట్టి చిన్న రక్తనాళాలను అడ్డగించడం మూలంగా ఈ రకమైన గుండెపోటు సంభవిస్తుందని భావిస్తున్నారు.

గుండెపోటును నివారించడానికి గాను, గుండెపోటుకి గురయ్యే అవకాశాలు (రిస్క్ ఫ్యాక్టర్స్) ఎక్కువగా ఉన్న వారికి దీర్ఘకాలం పాటు ఏస్పిరిన్ 75 మిల్లీగ్రాములు వాడటం అనేది గొప్ప ఫలితాలను ఇచ్చేదిగా రుజువైన చికిత్స. అధిక రక్తపోటు, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, ఇప్పటికే గుండెకు రక్త సరఫరా తక్కువ కావడం వల్ల గుండె నొప్పి (ఇస్కీమియా), స్టెంట్, బైపాస్ సర్జరీ, గుండెపోటుకు గురైన వారు, బ్రెయిన్ స్ట్రోక్ పేషంట్స్ కి మళ్లీ గుండెపోటు - స్ట్రోక్ రాకుండా నివారించడానికి ఏస్పిరిన్ 75 మిల్లీ గ్రాములు రోజుకు ఒకటి చొప్పున వాడటం ప్రస్తుతం ప్రామాణిక వైద్యం. ఇప్పుడు ఈ రిస్క్ ఫ్యాక్టర్ లలో కోవిడ్ ను కూడా చేర్చాలని కొందరు నిపుణులు చెప్తున్నారు.

**ప్రశ్న:** హఠాత్తుగా సంభవిస్తున్న గుండె మరణాలను నివారించడానికి ఏ విధమైన పరీక్షలు చేయించుకోవాలి?

**సమాధానం:** గుండె రక్త నాళాల (కొరోనరీ ఆర్టెరీస్)లో అధికంగా కొవ్వు (ప్లాక్) చేరడంతో పూడుకొని పోయి, తదుపరి గుండె భాగానికి రక్తం సరఫరా ఆగిపోవడం మూలంగా గుండెపోటు సంభవిస్తుంది. అయితే గుండెపోటుకు గురైన సాధారణ ప్రజలలో ఈ రకమైన అవరోధం లేకుండా గుండెపోటు సంభవించే అవకాశం వందలో ఐదుగురిలో వుంది. కాగా కోవిడ్ తర్వాత గుండెపోటుకు గురైన వారిలో దాదాపుగా నలుగురిలో ఒకరికి రక్తనాళాలలో పెద్దగా అవరోధం లేకుండానే సంభవించే గుండెపోటు సంభవిస్తున్నట్లుగా వైద్య శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. ఈ ఇబ్బందులను ఈసీజీ, యాంజియోగ్రామ్ తో సహా చాలా పరీక్షలు గుర్తించలేవు. అలాగే ట్రోపొనిన్ వంటి రక్త పరీక్షలలో మయోకార్డియల్ ఇన్‌ఫార్ క్షన్ విత్ నాన్ అక్లుసివ్ కొరోనరీ ఆర్టెరీస్ - (మినోకా) ఉంది. కోవిడ్ వ్యాధిగ్రస్తులలో, గతంలో కోవిడ్ కి గురైన వారిలో చిన్న నాళాలలో అతి చిన్న రక్త గడ్డలు ఏర్పడడం మూలంగా ఈ తరహా గుండెపోట్లు గుండెపోటుకు గురైన తర్వాత మాత్రమే ఉపయోగపడతాయి. కనుక పరీక్షల ఫలితాల కోసం ఎదురుచూడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**ప్రశ్న:** ఆరోగ్యవంతులలో ఏస్పిరిన్ వాడకం మూలంగా పెద్దగా ప్రయోజనం లేదని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి కదా, వాడితే ప్రయోజనం ఉంటుందా?

**సమాధానం:** గుండెపోటు ప్రమాదం (రిస్క్ ఫ్యాక్టర్స్) లేని వారికి ఏస్పిరిన్ వాడకం శ్రేయస్కరం కాదు. కోవిడ్ అనేది గుండె పోటుకు దారితీసే పెద్ద రిస్క్ ఫ్యాక్టర్. గుండెపోటు రిస్క్ ఫ్యాక్టర్స్ ఉన్న ఏ వయసు వారైనప్పటికీ ఏస్పిరిన్ వాడకం గుండెపోట్లు నివారించడంలో గొప్ప ప్రయోజనకరంగా ఉందని అనేక అధ్యయనాలు నిరూపించాయి. కనుక కోవిడ్ నుండి బయటపడిన వారికి ఏస్పిరిన్ వాడకం మేలు చేయవచ్చు. కడుపులో అల్సర్, గ్యాస్ట్రిక్ అసిడిటి సమస్యలు ఉన్న వారిలో తప్ప మిగతా అందరికీ ఇది చక్కటి ఔషధం. డాక్టర్ ని సంప్రదించి అటువంటి సమస్యలు ఉన్న కొద్దిమంది మాత్రం ఏస్పిరిన్ బదులుగా క్లోపిడోగ్రెల్ 75 మిలిగ్రాముల మాత్ర వాడుకోవచ్చు.

**ప్రశ్న:** కోవిడ్ అనంతరం గుండెపోటు రాకుండా తీసుకోవలసిన ఇతర జాగ్రత్తలు ఏమిటి?

**జవాబు :** కోవిడ్ తర్వాత మానసిక ఆందోళన, దిగులు బాగా పెరిగాయి. దీని వల్ల శరీరంలో, రక్తపోటుని పెంచి - గుండెను ఒత్తిడికి గురి చేసే కేటకోలమైన్స్ విడుదలవుతాయి. ప్రశాంతంగా ఉండడం గుండె ఆరోగ్యానికి మంచిది. తీవ్రమైన వ్యాయామము ఒక్కోసారి ప్రమాదకరం కావొచ్చు. తేలికపాటి వ్యాయామం మాత్రమే సరైనది. అలాగే తగినంత నిద్ర తప్పనిసరి. సంతులనమైన ఆహారంతో ఆరోగ్యం సంరక్షించుకోవచ్చు.

**(విశాఖ సమాచారమ్ డెస్క్)**

# సమర్థ పాలన కు చిరునామా నారా చంద్రబాబు నాయుడు

## (నేడు ఆయన పుట్టినరోజు)




**ఆ**ంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో ఒక సంచలన రాజకీయనేత చంద్రబాబు నాయుడు. మొక్కవోని దీక్ష తో తాను చేపట్టిన ఎటువంటి కార్యక్రమంలో నైనా విజయాన్ని సొంతం చేసుకోవడం ఆయనకు అలవాటుగా మారింది. ఆయన ఆశయం గొప్పది, దాని ముందు ఆయన వయస్సు తలవంచుతుంది అని ఆయనను చూస్తే తెలుస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో

సమర్థ పాలకుడు గా పేరు తెచ్చుకున్న నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా నారా వారి పల్లిలో 1950 ఏప్రిల్ 20 న జన్మించారు. తండ్రి ఖర్జూర నాయుడు, తల్లి అమ్మనమ్మ. చంద్రబాబు సహోదరులు మొత్తం నలుగురు. అందరిలో పెద్దవాడు చంద్రబాబు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శేష పురం లో ప్రారంభమైంది. చంద్ర గిరి లో హై స్కూల్ విద్యా పూర్తి చేశారు. వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రం లో మాస్టర్ డిగ్రీ సంపాదించిన వీరు విద్యార్థి రాజకీయాల్లో విరివిగా పాల్గొన్నారు. 1977 లో కృష్ణా జిల్లా దివి సీమ ఉప్పెన సమయంలో యువజనులను చేర్చి తాను నాయకునిగా ఎన్నో సహాయక చర్యలు చేపట్టారు. 1978 లో మొట్ట మొదటిసారి శాసన సభ లో అడుగిడి 1980 లో తొలిసారి మంత్రి పదవిని చేపట్టారు. 1981 లో ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి ని వివాహం చేసుకున్నారు. అంజయ్య, భవనం, కోట్ల మంత్రి వర్గాలలో వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించి పేరు తెచ్చుకున్నారు. రాజకీయ సోపానం లో పావు లు కదుపు తూ తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని చేజిక్కించుకున్నారు. 1995 సెప్టెంబర్ 1 న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టి 2004 వరకు అప్రతిహతంగా 9 ఏళ్ల పాటు కొనసాగి చరిత్ర సృష్టించారు. జన్మ భూమి, నీరు %-% మీరు , దీపం, పచ్చదనం %-% పరిశుభ్రత వంటి కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరయ్యారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని ప్రోత్సహించి రాష్ట్రంలో ఎందరికో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేశారు. ఆధునిక ప్రజావసరాలను అధ్యయనం చేసి వీరు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సాంకేతిక విజ్ఞాన పరిజ్ఞానం తో పలు పథకాలు ప్రవేశ పెట్టారు. ఆ తరువాత పదేళ్ల పాటు ప్రతి పక్ష నేతగా ఉన్న బాబు 64 ఏళ్ల వయస్సులో 2817 కి.మీ దూరం పాద యాత్ర చేసి రికార్డు సృష్టించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయి తెలంగాణ ఏర్పడగా 2014 లో ఆంధ్ర ప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించి 2019 వరకు కొనసాగారు. 2019 నుండి 2024 వరకు ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి, 74 సంవత్సరాల వయస్సులో మరోసారి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆంధ్ర ప్రదేశ్ కి అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నారు. ఇండియా టుడే నుండి "ఐ.టి ఇండియన్ ఆఫ్ ద మిలీనియం", ద ఎకనమిక్ టైమ్స్ నుండి "బిజినెస్ పర్సన్ ఆఫ్ ద యియర్", టైమ్స్ ఆసియా నుండి "సౌత్ ఆసియన్ ఆఫ్ ద యియర్", ప్రపంచ ఎకనమిక్స్ ఫోరం డ్రీమ్ క్యాబినెట్ లో సభ్యుడు వంటి పురస్కారాలతో పాటు అనేక పురస్కారాలు చంద్రబాబు నాయుడు అందుకున్నారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**పైడిమెట్ట, 9490833108.**

# యేసుక్రీస్తు ఆరోహణం

## నేడు ఈస్టర్ పండుగ



**ఈ**స్టర్ పండుగ...చాలా ఉత్తమమైనది. ఈస్టర్ క్రైస్తవులకు అతి పెద్ద పండుగ. ఇది వసంత ఋతువులో వస్తుంది. ప్రభువైన క్రీస్తు పరమ పదించిన మూడు రోజుల తర్వాత అంటే ఆదివారం నాడు ఆయన మళ్ళీ సమాధి నుండి ప్రాణాలతో బయటకు వచ్చారు. దీంతో ప్రజలు హర్షాతిరేఖం ప్రకటించి ఆనందంలో మునిగి తేలియాడారు. ఈ సందర్భంగానే ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులందరూ ప్రతి సంవత్సరం ఘనంగా ఈ పండుగను జరుపుకుంటారు.

క్రిస్మస్ పండుగ లాగా ఈ పండుగ ప్రతి సంవత్సరం ఒకే తేదీన రాదు. మార్చినెల 21వ తేదీ తర్వాత పౌర్ణమి పూర్తయ్యి వచ్చే తొలి ఆదివారంనాడు ఈస్టర్ పండుగ వస్తుంది.

క్రీస్తు పరమ పదించిన తర్వాత ఆయన శిష్యులు నిరాశా , నిస్పృహలమధ్య కొట్టుమిట్టాడుతుంటే దాన్ని చూడలేక ప్రభువు యేసు మళ్ళీ వారికోసం ప్రాణాలతో వచ్చారనేది కథనం. క్రీస్తు శిష్యులందరూ ఉదాసీనంగా కూర్చొని ఉన్నప్పుడు ఎవరో తలుపు తట్టినట్టుండింది. తలుపు తెరిచిన తర్వాత ముందర ఓ స్త్రీ నిలబడి వుంది. ఆమె లోపలికి వచ్చి అక్కడి ప్రజలను ఆశ్చర్యచకితులను చేసి ఆమె ఇలా అంటుంది..తను ఇద్దరు స్త్రీలతో కలిసి యేసు పార్థివ దేహం పై నీళ్ళు చల్లడానికి ఆయన సమాధివద్దకు వెళ్ళాను.

అక్కడ చూస్తే సమాధి పై తలుపు తెరవబడివుంది. అందులో దేవ దూతలిద్దరు కనబడ్డారు. వారు తెల్లటి ధవళ వస్త్రాలు తొడుక్కుని ఉన్నారు. వారి ముఖంలో కాంతి ప్రస్ఫుటమౌతోంది. వారేమన్నారంటే...మీరు నజరేతుకు చెందిన యేసును వెతుకుతున్నట్లున్నారు కదూ! , ఆయన ఇక్కడ లేడు. ఆయనిప్పుడు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల మధ్య వారిని ఎందుకు వెతుకుతున్నట్లు? వెళ్ళి వారి అనుయాయులందరికీ ఈ సమాచారం అందించండి. అని ఆ దేవదూతలు చెప్పినట్లు ఆమె వారందరికీ వివరించింది.

ఆమె చెప్పిన వార్తను విన్న ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురయ్యారు. వారికి ఏ మాత్రం నమ్మకం కలగలేదు. ఈ మధ్యలో మరో స్త్రీ మగ్దలేనె సమాధివద్ద ఏడుస్తూ కూర్చొంది. ఎవరో ఆమె వద్దకు వస్తున్నట్లు చూసింది. అప్పుడు ఆమె ఇలా అంది...మహాశయా! మీరు గనుక యేసు ప్రభువు శవాన్ని ఇక్కడినుంచి తీసివేసి వుంటే కనీసం ఎక్కడ పెట్టారో చెప్పండి. వెంటనే సమాధానం లభించిందిలా "నా" ఈ శబ్దం ఎక్కడో విన్నట్టుందే..ఇది పరిచయమున్న గొంతే. ఇక ఆమె ఆశ్చర్యానికి తావేలేదు.

ఆమె తొలిసారిగా క్రీస్తును చూసింది. .."ప్రభూ!"...యేసు క్రీస్తు ఇలా అన్నారు. నీవు నా శిష్యులకు చెప్పిలా...వారిని నేను అతి త్వరలో కలుస్తానని వారికి చెప్పు. మగ్దలేనా ఈ సందేశాన్ని ప్రభువునుంచి తీసుకుని వారి అనుయాయులకు వినిపించింది. ఈ సందర్భంగానే ఈస్టర్ పండుగను జరుపుకుంటారు.

దీని తర్వాత ప్రభు యేసు నలభై రోజులవరకు తన ప్రజల వద్దకు వెళ్ళి వారిని ప్రొత్సహించి ఉపదేశించారు.. "మీకందరికీ తప్పకుండా శాంతి లభిస్తుంది". దీంతో వారిలో ఉత్సాహం, విశ్వాసాన్ని నింపుతుండేవారు. ప్రభు యేసు జీవించే ఉన్నారు. ఆయన మహిమాన్వితుడు, కాబట్టి క్రిస్టియన్లందరికీ ఆనందం, జీవితం పై ఆశలు రేకెత్తించి వారిలో ధైర్యాన్ని నింపుతుండేవారు. అదే ధైర్యంతో ప్రతి క్రిస్టియన్ కూడా వారికొచ్చే కష్టాలను ఎదుర్కొంటూ యేసును ప్రార్థిస్తుంటారు.

ఈస్టర్ పండుగను క్రిస్మస్ పండుగలాగా ఘనంగా జరుపుకోరు. ఆయినాకూడా క్రిస్టియన్ల పండుగలలో ఇది చాలా ఉత్తమమైనది. ఈస్టర్ పండుగ ముందు వచ్చే శుక్రవారం నాడు "గుడ్ ఫ్రైడే"గా జరుపుకుంటారు. ఈ పండుగ రోజే యేసును శిలువ వేశారు. ఆదివారం తెల్లవారుజామున క్రిస్టియన్లందరూ సమాదీల వద్దకు వెళ్ళి ప్రార్థనలు జరుపుతారు .

**- డా.పివిరామ్**


# కల్కి అవతారం ఎప్పుడు వస్తుంది?

**కృ**తయుగం నుండి ఇప్పటివరకు శ్రీమహావిష్ణువు తొమ్మిది అవతారాలు ఎత్తడం జరిగింది.

కృష్ణావతారం తరువాత కావలసిన రావలసిన అవతారం కల్కి అవతారం దశావతారములలో ఇది ఒకటి.

కల్కిఅవతారం రాలేదు కానీ వ్యాస వాక్కు ప్రమాణం. వ్యాసుడు చెప్పాడు కాబట్టి ప్రమాణం.

పదవ అవతారమైన కల్కి అవతారం ఎప్పుడు వస్తుందో వ్యాసభగవానుడు చెప్పాడు.



1. అసలు ఎక్కడా స్వాహాకారము శత్కారము ఇవి రెండూ కనబడవు అంటే ఇక యజ్ఞ యాగములు ఉండవు.
2. గోవులు విశేషంగా వదింపబడి గో మాంసం తినడం లోకం లో ప్రారంభం అవుతుంది.
3. వివాహ వ్యవస్థ నిలబడదు.
4. తల్లిదండ్రులను చూసే బిడ్డలు ఉండరు.
5. భర్తను గౌరవించే భార్య భార్యను గౌరవించే భర్తను చూసే వాళ్లు లోకంలో ఉండరు.
6. పురుషుల యొక్క ఆయుర్దాయం 18 సంవత్సర ములకే పడిపోతుంది.
7. స్త్రీలు కేశపాశములు విరబోసుకుని తిరగడం లోకంలో పెద్ద విశేషం అయిపోయి జడ వేసుకునే సంప్రదాయం విచ్ఛిన్నమవుతుంది.
8. పురుషులు 18 సంవత్సరములకే మరణించడం ప్రారంభం అయిపోయి ఆయుర్ధాలు క్షీణించిన తరువాత ఆ సమయంలో "శంభాలా" అనేటువంటి గ్రామంలో 'విష్ణుయశుడు' అనే బ్రాహ్మణ కడుపున కల్కి పేరుతో శ్రీ మహావిష్ణువు 10 వ అవతారంగా వస్తాడు.
9. అది ఎప్పుడు అంటే కలియుగం చివర్లో కృతయుగానికి ప్రారంభానికి మధ్యలో ఆయన అవతరించడానికి గుర్తు పాపుల అందరికీ భంగకర వ్యాధి వస్తుంది.
10. ఆసనము నందు పుండ్లు పుట్టి నెత్తురు కారిపోతుంది. కారిపోయి వాళ్లకు వాళ్లే పురుగులు రాలినట్టు రాలి పోతారు.
11. ఎక్కడ చూసినా వ్యాధులు ప్రబలుతాయి.
12. పరమ పుణ్యాత్ములు అయినటువంటి వారు ఎవరున్నారో వాళ్లు మాత్రమే శరీరాలతో ఉంటారు.
13. ఆయన "శ్వేతాశ్వాన్ని " ఎక్కి కాషాయ పతాకాన్ని చేతిలో పట్టుకుని అధర్మంతో మిగిలిపోయినటువంటి బలవంతులైన రాజులు ఆక్రమించినటువంటి వాళ్ళు అధికారానికి తగినటువంటి వాళ్ళు అర్హత లేకపోయినా సింహాసనం మీద కూర్చున్న పరిపాలన చేసే వాళ్లందరినీ దునుమాడుతాడు.
14. తరువాత కలియుగం పూర్తి అవుతుంది ఆతరువాత 'కృతయుగం' ప్రారంభం అవ్వడానికి జల ప్రళయం సంభవించి నీళ్లతో భూమండలాన్ని ముంచెత్తుతుంది.
15. ప్రతి కలియుగం చిట్టచివర్లో వచ్చే అవతారం కల్కి అవతారం.
16. కానీ కల్కి అవతారాన్ని ఒక్కసారి స్మరించిన నమస్కరించిన పాపబుద్ధి పోతుంది.
17. అంత గొప్ప అవతారం కల్కి అవతారం.

# మృతుని కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా కోటఊరట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో జరిగిన బాణాసంచా పేలుడులో మరణించిన భీమిలి మండలం రేఖవానిపాలెంకు చెందిన మేడిసి హేమంత్ కుటుంబాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును వారికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హేమంత్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, వై.అనీల్ ప్రసాద్, జనసేన నాయకులు శాఖారి శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా చిన్నా చారి



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** జి మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా.ఇంచంగి చిన్న చారి నియమించారు. రాష్ట్ర పి సి సి అధ్యక్షురాలు షర్మిల ఆదేశాలతో డిసిసి అధ్యక్షులు శతకం బుల్లిబాబు పాడేరులో చిన్నాచారి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్న చారి మాట్లాడుతూ పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.తనను మండల అధ్యక్షుడుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలకు డిసిసి అధ్యక్షులు శతకం బుల్లిబాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# Spoken English -31

Why Were You So Happy Yesterday?

1) Present states of being and 2) Regular states of being. ???? I am, he/ she (names in the singular)/ it (any-thing/ idea in the singular) is and we/ you/ they (names of persons/ things) are for

Being now (ప్రస్తుతం ఉండటం)

Regular states of being/ being always

(క్రమం తప్పకుండా/ ఎల్లప్పుడూ ఉండటం)

In this lesson we learn the uses of "was" and "were".

Was and were tell us of past states of being.

అంటే గతం (past) లో ఉండటాన్ని తెలియజేయడానికి Singular subjects తో "was"; Plural subjects తో "were" వాడతాం.

a) I was there yesterday.

(నిన్న నేను అక్కడ ఉన్నాను) - గతం

b) My book (It - singular) was on the table last night.

నిన్న రాత్రి నా పుస్తకం టేబుల్‌పై ఉంది (Past)

c) Where was he yesterday?

నిన్న (Past) అతడు ఎక్కడ ఉన్నాడు?

d) Why was Sarada (she) here this morning?

(ఈరోజు ఉదయం శారద ఇక్కడ ఎందుకు ఉంది? - (Past))

e) We (plural) were at the party last night (Past).

(మేం నిన్న రాత్రి పార్టీలో ఉన్నాం.)

f) Where were your parents (They - plural) last week (Past)?

కిందటివారం మీ తల్లిదండ్రులు ఎక్కడ ఉన్నారు)?

g) Why were you so happy yesterday (Past)?

(నిన్న నువ్వు చాలా సంతోషంగా ఉన్నావేంటి?)

"Regular states of being", "States of being always" ను తెలియజేయడానికి I తో "am", He/ she/ it తో "is"; we/ you/ they తో "are" వాడతాం కదా!

అదేవిధంగా Regular actions (క్రమం తప్పకుండా చేసే పనులకు)

Actions done always (ఎల్లప్పుడూ చేసే పనులకు) వాడే verbs ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం...

Look at the following

| A | B |
|---|---|
| Come | Comes |
| Go | Goes |
| Write | Writes |
| Sing | Sings |

పైన A, B ల కింద ఇచ్చిన Verbs ను Regular actions/ Actions done always ను తెలియజేయడానికి వాడతాం.

A లో పేర్కొన్నవాటికి "s" లేదా"es" చేరిస్తే, B లో పేర్కొన్న verbs వస్తాయి.

Note: I, we, you, they (నేను, మనం/మేం, నువ్వు/మీరు, వాళ్లు/అవి)తో A లో పేర్కొన్న verbs వాడతాం. He, she, it (అతడు, ఆమె, అది)తో B లో పేర్కొన్న verbs ను ("_s"/ "_es""చేర్చినవి) వాడతాం.

a) Fans (They) give air.

A fan (It) gives air.

b) I go to movies once a week.

My sister (She) goes to movies once a week.

c) Planes (They = అవి) fly.

A plane (It = అది) flies.

d) Dogs (They) bite.

A dog (It) bites.

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**

**(Visakha Samacharam)**

# పోలీసుల శ్రమదానం తో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్"

## నిర్వహించిన జిల్లా పోలీసులు - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి స్వచ్ఛత కీలకమైన అంశం అన్న భావనతో, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా విశేష శ్రమదానం నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ పరిశుభ్రత కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పీ నాయకత్వంలో జిల్లా పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల నిలుపు ప్రాంతాలు, రికార్డు గదులు మొదలైనవి శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సిబ్బంది చెత్త తొలగించి, మొక్కల చుట్టూ ఉన్న కలుపును మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ తుహిన్ సిన్హా, "స్వచ్ఛతే ఆరోగ్యానికి నాంది. ప్రజలలో ఈ భావనను బలపరచడం పోలీసుల సహజమైన సామాజిక బాధ్యత," అని పేర్కొన్నారు. "పోలీసులు కేవలం న్యాయాన్ని కాపాడే వారే కాదు, సమాజ మేలు కోసం ముందుండే నాయకులు కూడా," అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో మరియు కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలని, తమ చుట్టూ వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలో చెత్త నిర్వహణకు ప్రత్యేక డస్ట్ బిన్లను ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటడం వంటి చర్యలపై దృష్టి పెట్టారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఏ.ఓ రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మీ, ఎస్.రమేష్, ఎస్సైలు రమణయ్య, సురేష్ బాబు, విశ్వనాథం, గిరి తదితరులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ముప్పు

## జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణనికి ముప్పు పొంచి ఉందని జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర ఈ-వ్యర్థల కార్యక్రమంలో సిబ్బందితో కలిసి అయన పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేసి సేకరించిన ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ పరికరాలను చెత్త బుట్టలో వేశారు అనంతరం అయన మాట్లాడుతూ మనం నివశిస్తున్న మరియు పనిచేస్తున్న పరిసరాలలో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీ సైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఇ-వ్యర్థాల సేకరణ, వాటి పునర్వినియోగం(రీసైక్లింగ్) పై ప్రజల్లో తగిన అవగాహన కలిగించడంతో పాటు వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేయనట్లయితే వాటి వల్ల వాతావరణానికి, మానవాళి ఆరోగ్యానికి వాటిల్లే ముప్పుపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతోందని అయన తెలిపారు.

ఇ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు. ప్రతి ఉద్యోగి స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను ప్రతి ఉద్యోగి నిషేదించాల న్నారు. ఇ-వ్యర్థాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు సిబ్బంది తొ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర మరియు ఇ-వ్యర్థాలపై ప్రతిజ్ఞ చెయించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఎలక్షన్, సి సెక్షన్ సూపరింటెండెంట్లు ఎస్.వి.ఎస్. నాయుడు, డి రాజేశ్వరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బుషికొండ ప్యాలెస్‌ను రాష్ట్ర మ్యూజియంగామార్చాలి

## ప్రెస్ మీట్ లో బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** నగరంలోని బుషికొండ ప్యాలెస్ ను రాష్ట్ర మ్యూజియంగా మార్చాలని బుద్ధిస్ట్ మాన్యుమెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కో రారు. ఈ మేరకు నగరంలోని డాబా గార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విషయాన్ని ఇప్పటికే శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు,విష్ణుకుమార్ రాజు వంశీకృష్ణ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్ళామని తెలిపారు.వారు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్తా మని చెప్పారని పేర్కొన్నారు. విశాఖ జిల్లా బుద్ద చారిత్రక వారసత్వం కలిగిన ప్రాంతమని జైనమతం ఆనవాళ్లు కూడా ఈ ప్రాంతంలో అనేక ఉన్నాయని తెలిపారు. తొట్ల కొండ, బొజ్జన్న కొండ, భావికొండలతోపాటు శ్రీకాకుళం దాటి పొరుగు రాష్ట్రాల వరకు ఈ సంస్కృతి,సంప్రదాయాలు వ్యాప్తి చెంది ఉన్నాయని పేర్కొన్నారు. పరిశోధనలు నేపథ్యంలో అనేక చారిత్రక ఆధారాలు బయటకు వచ్చాయని తెలిపారు.కళింగ ప్రాంతంలో భాగమైన బరంపురం నుండి మద్రాసు తీర ప్రాంతం చివరి వరకు తెలుగు భాష,సాంస్కృతిక సాంప్రదాయాలు చెప్పుకో తగినవిగా ఉన్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాంతానికి చెందిన అనేక చారిత్రక సంపద హైదరాబాద్ మ్యూజియంలో ఉండిపోయిందని చెప్పారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి మ్యూజియం లేదని చారిత్రక వారసత్వ సంపదకు భద్రపరిచే నిలయంగా బుషికొండ ప్యాలెస్ ను మార్చాలని తెలిపారు. బౌద్ధ ధర్మం ప్రభావం ప్రపంచంలో అనేక దేశాల్లో ఉందని ఇలాంటి మ్యూజియం వల్ల అనేక మంది పర్యాటకుల సందర్శన ద్వారా విదేశీ మారక ద్రవ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అల్లు అప్పారావు, జె. రాంప్రభు,జె.వి భాస్కరరావు,బోనెల అప్పారావు,ఎన్. ధర్మారావు, బి.ఉమామహేశ్వరి, సి. రాంజీ, జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ విద్యార్థులు వైద్య పరికరాల తయారీ కేంద్రం (ఏ.ఎం.టి.జెడ్) సందర్శన




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** సి.ఎస్.ఐ. పరిశ్రమ పర్యటన %-% ఏ.ఎం.టి.జెడ్ డైట్ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సి.ఎస్.ఐ.) మరియు ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ.ఐ.సి.) ఆధ్వర్యంలో 93 మంది విద్యార్థులతో ఏ.ఎం.టి.జెడ్ (ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్) పరిశ్రమను సందర్శించారు. భారతదేశంలోనే ఏ.ఎం.టి.జెడ్ అతిపెద్ద వైద్య పరికరాల తయారీ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ పరిశ్రమను సందర్శించిన విద్యార్థులకు అత్యాధునిక వైద్య పరికరాల తయారీ, పరిశోధన, నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి విధానాలు మరియు పరిశ్రమలో జరుగుతున్న కొత్త ఆవిష్కరణలు గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే గొప్ప అవకాశం దక్కింది.ఈ సందర్శన లో భాగంగా, విద్యార్థులు పిరమిడ్ (3%ణ% ప్రింటింగ్ సదుపాయంతో అత్యాధునిక వైద్య పరికరాల రూపకల్పన) మరియు ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్ (ఏ ఎల్ సి) (అధునాతన కృత్రిమ అవయవాల రూపకల్పన) వంటి విప్లవాత్మక కేంద్రాలను సందర్శించారు. ఈ సదుపాయాలు విద్యార్థులకు వైద్య పరికరాల రూపకల్పన మరియు తయారీ ప్రక్రియలను, ఉత్పత్తి ప్రమాణాలను, నాణ్యత పరీక్షల ప్రక్రియలను గురించి ఏ.ఎం.టి.జెడ్ సిబ్బంది విద్యార్థుల కి వివరించారు.డైట్ చైర్మన్ దాడి రత్నకర్ మాట్లాడుతూ, "ఈ పరిశ్రమ పర్యటన విద్యార్థులకు పరిశ్రమలపై అవగాహన కల్పించడమే కాకుండా, వైద్య పరికరాల తయారీ రంగంలో ఇంజనీరింగ్ యొక్క కీలక పాత్రను అర్థం చేసుకోవడంలో సహాయపడింది. సి.ఎస్.ఐ. ఆధ్వర్యంలో ఈ రకమైన పరిశ్రమ పర్యటనలు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణలకు ప్రేరణను ఇవ్వగలవని ఆశిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. వైకుంఠరావు , సి ఎస్ ఐ కన్వీనర్ డాక్టర్ కే. సుజాత. యస్. మానస మరియు ఎమ్. షర్మిల, డైట్ అధ్యాపకులు కూడా ఈ పర్యటనలో విద్యార్థులతో కలిసిపాల్గొన్నారు.విద్యార్థులు ఈ పరిశ్రమ పర్యటనపై అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, "ఈ అనుభవం మా విద్యా జీవితం లో ఒక కీలక మైలురాయిగా భావిస్తున్నాము. పరిశ్రమలోని తాజా అభివృద్ధుల గురించి మేము నూతన పరిజ్ఞానం పొందాము. ఇది మా భవిష్యత్తులో మరింత ప్రేరణను ఇవ్వగలదు" అని పేర్కొన్నారు.

డైట్ మేనేజ్మెంట్, ఏ.ఎం.టి.జెడ్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది మరియు ఈ ప్రత్యేక పరిశ్రమ పర్యటనను విజయవంతంగా నిర్వహించిన ఏ.ఎం.టి.జెడ్ మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## ఎన్ఎస్‌పీసీఎల్‌లో అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టులు




దిల్లీలోని ఎన్‌టీపీసీ సెయిల్ పవర్ కంపెనీ లిమిటెడ్ అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మే 5వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

పోస్టు పేరు - ఖాళీలు

1. అసిస్టెంట్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్): 03
2. అసిస్టెంట్ ఆఫీసర్(సేఫ్టీ): 02

**మొత్తం ఖాళీల సంఖ్య:** 05

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ డిగ్రీ(ఎన్విరాన్‌మెంట్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, ప్రొడక్షన్, కెమికల్, కన్‌స్ట్రక్షన్, ఇనుస్ట్రుమెంటేషన్)లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** 30 - 45 ఏళ్లు.

**జీతం:** నెలకు రూ.30,000 - రూ.1,20,000.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు ప్రారంభ తేదీ:** 2025 ఏప్రిల్ 21.

**దరఖాస్తు చివరి తేదీ:** 2025 మే 5.

**ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష ఆధారంగా.

## సీపీఆర్ఐలో రిసెర్చ్ అసోసియేట్ పోస్టులు



సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ బెంగళూరు తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీగా ఉన్న రిసెర్చ్ అసోసియేట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు - ఖాళీలు

రిసెర్చ్ అసోసియేట్: 02

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంఈ, ఎంటెక్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** 2025 ఏప్రిల్ 30వ తేదీ నాటికి 30 ఏళ్లు మించకూడదు.

**జీతం:** నెలకు రూ. 30,000.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆఫ్ లైన్ ద్వారా.

చిరునామా: చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సెంట్రల్ పవర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పోస్ట్ బాక్స్ నెం.8066, ప్రొఫెసర్ సర్. సి వి రామన్ రోడ్, సదాశివనగర్ పోస్ట్ ఆఫీస్, బెంగళూరు- 560080.

దరఖాస్తు చివరి తేదీ: 30-04-2025.

# చలివేంద్రం ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలో మెయిన్ రోడ్‌లో ఉన్న బంగారు వర్తకులు పీలా మోహన్ రావు తన భార్య పీలా దివ్య తేజ జ్ఞాపకార్థం తమ షాపు వద్ద శనివారం పేదలకు చీరలు పంపిణీ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బోడ్డేడ శ్రీనివాసరావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత 15 సంవత్సరాలుగా ఆయన తమ షాపు వద్ద ప్రతిరోజు 365 రోజులు చలివేంద్రాలు నిర్వహిస్తున్నారు.గ్రామీణ పట్టణ ప్రజలకు దాహం తీర్చేందుకు తన భార్య జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం చేస్తున్నామని మోహన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. డి రవి, ఎస్ చిన్ని, ఎం శంకర్, కే అచ్చినాయుడు, నాగరాజు, ఎస్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారి సుప్రభాత సేవలో అనకాపల్లి ఎం.పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ శనివారం వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించికున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించి, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ స్వామివారి సుప్రభాత సేవలో కుటుంబసమేతంగా పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందడం ఒక అపూర్వ అనుభూతి అని పేర్కొన్నారు.శ్రీవారి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం,అభివృద్ధి ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలియజేశారు

2nd pages.qxd 4/19/2025 8:31 PM Page 7



# మే 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - వ్యవసాయ కార్మిక సంఘం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు, శనివారం అనకాపల్లి స్థానిక దోడ్డి రామునాయడు భవనంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి యం అప్పలరాజు అధ్యక్షతన సదస్సు జరిగింది అనంతరం, వెంకటేశ్వర్లు మాట్లడారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మారుస్తూ నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి కార్మిక హక్కులు హరించడానికి చూస్తుందని తెలిపారు, రైతాంగాన్ని తీవ్రంగా నష్ట పరిచే విధానాలు తీసుకొచ్చిందని అన్నారు రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే ఉప సంహారించు కోవాలని డిమాండ్ చేసారు ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని ఉపాధి హామీ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.దేశంలో 27,400 రాష్ట్రంలో 2,400 భకాయిలు ఉన్నాయని తెలిపారు వీటిని విడుదల చేయకుండా కూలీలను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు దీనిపై జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయాలని పిలుపు నిచ్చారు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేబర్ కోడలు రద్దు చేయాలని కార్మికు చట్టాల అమలు చేయాలని మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి అనుసరిస్తున్న దగా కోరు విధానాలకు నిరసనగా ఈసమ్మె జరపాలని రైతు కార్మిక వ్యవసాయ కార్మిక కౌలు రైతు సంఘాలు పిలుపునివ్వం జరిందన్నారు మోటార్ వాహన చట్టాన్ని మార్పులు చేయడం రైతులకు సబ్సిడీ లేకుండా రైతుల పండించే పంటలు మద్దతు ధర ఇవ్వాలని కోరారు రైతులు దివాలా తీయించే విధానాలను మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని దుయ్యబట్టారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె లోకనాథం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డి వెంకన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, ఆర్ రాము, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, జి నాయిన బాబు, జి కోటేశ్వరరావు, గంటా శ్రీరాం, కె. భవానీ, యు. సత్యవతి, ఇరట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యలో అనకాపల్లి నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 9-00 గంటలకు అనకాపల్లిలోని %ాణ% స్కూల్ బిల్డింగ్, ఫూల్ బాగ్ రోడ్డు నందు దాదాపు 15 పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఏనీ డిగ్రీ , ఏనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు,7013342667, 9014770409 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు తెలియజేశారు.

# జేఈఈ (మెయిన్) సెషన్-2 ఫలితాలు వచ్చేశాయ్

## 24 మంది విద్యార్థులకు 100 పర్సంటైల్




ఇంటర్నెట్ డెస్క్: దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ (మెయిన్) సెషన్ -2 ఫలితాలు) వచ్చేశాయి. శుక్రవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏఅధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు విద్యార్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

**జేఈఈ మెయిన్ ఫలితాలు - లింక్ (2)**

**నలుగురు తెలుగు విద్యార్థులకు 100 పర్సంటైల్**

జేఈఈ మెయిన్‌లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. బనిబ్రత మాజీ, వంగల అజయ్‌రెడ్డి 300కి 300 మార్కులు పొందటంతో ఇద్దరికీ ఒకే ర్యాంకు కేటాయించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మరో ఇద్దరికి కూడా ఒకటో ర్యాంకు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఈసారి వయసు కొలమానం తొలగించడంతో సమానమైన మార్కులు వచ్చిన వారికి ఒకటే ర్యాంకు కేటాయించారు. ఈడబ్ల్యూఎస్ విభాగంలో కూడా అజయ్‌రెడ్డి ప్రథమ ర్యాంకు దక్కించుకున్నారు. అజయ్‌రెడ్డి సొంతూరు ఏపీలోని నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు. 9వ తరగతి నుంచి హైదరాబాద్‌లోనే చదువుతున్నారు. ఈసారి జనరల్ విభాగంలో కటాఫ్ ర్యాంకు 93.102 పర్సంటైల్‌గా నిర్ణయించారు. గత ఏడాది అది 93.236గా ఉంది.మొత్తం 14.75 లక్షల మంది పరీక్షలు రాశారు. జనరల్ విభాగంలో 93.102, ఈడబ్ల్యూఎస్- 80.383, ఓబీసీ-79.431, ఎస్సీ-61.15, ఎస్టీ-47.90 పర్సంటైల్ స్కోర్‌ను కటాఫ్‌గా నిర్ణయించారు. ఈ స్కోర్‌కు సమానం, అంతకంటే ఎక్కువ స్కోర్ పొందిన వారు మాత్రమే మే 18వ తేదీన నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష



రాసేందుకు అర్హత సాధిస్తారు. రెండు విడతల్లో కలిపి మొత్తం 24 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. తెలంగాణ నుంచి బనిబ్రత మాజీ, హర్ష్ ఎ.గుప్తా, అజయ్‌రెడ్డి ఉండగా...ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ ఉన్నారు.

**సాయి మనోజ్ఞ**

**టాపర్ల వివరాల కోసం క్లిక్ చేయండి**

జేఈఈ (మెయిన్) సెషన్ 1, 2 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు కేటాయించారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇందుకోసం మే 18న జరిగే జేఈఈ (అడ్వాన్స్‌డ్) పరీక్షకు ఏప్రిల్ 23 నుంచి మే 2 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు.

# శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర

## మంత్రి సంధ్యారాణికి ఉత్సవాలకు ఆహ్వానం



జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- పాడేరు శ్రీ మొదకొండమ్మ అమ్మవారి జాతరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా, శిశు & గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి ని ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి ఫోటో మరియు దుస్సాలువా తో సన్మానించి జాతర యొక్క మొదటి ఆహ్వాన పత్రికను అందజేసారు. జాతరను విచ్చేసి ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమాలు పై ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత వేడుకగా చేయవలసిందిగా కోరారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కొణతాల ప్రశాంత్, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, కిల్లా రాధాకృష్ణ నాయుడు, కిల్లు చంద్రమోహన్ కుమార్, శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు 2025 ఉత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా, శిశు & గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి ని ఉత్సవ మరియు ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి ఫోటో మరియు దుస్సాలువా తో సన్మానించి జాతర యొక్క మొదటి ఆహ్వాన పత్రికను అందజేసి జాతరను విచ్చేసి ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమాలు పై ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత వేడుకగా చేయవలసిందిగా కోర ప్రార్థించడం జరిగింది.

కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కొణతాల ప్రశాంత్, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, కిల్లా. రాధాకృష్ణ నాయుడు, కిల్లు.చంద్రమోహన్ కుమార్ , దన్నేటి పలాసి, రాము, తమర్భ,ఈశ్వరరావు, గూడెపు సూర్యప్రకాష్,నవీన్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కై అందరూ కృషి చేయాలి - జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్**




అనకాపల్లి (చోడవరం), (విశాఖ సమాచారమ్):- బ్యూరో):- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవనాన్ని సాగించేందుకు అవసరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాల వారికి అందించాలని జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు.స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చోడవరంలో గ్రామపంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్., జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కె.ఎస్.ఎన్ రాజు, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు, విద్యార్థులతో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి యూనియన్ బ్యాంక్ జంక్షన్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం మరియు తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై నినదిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం యూనియన్ బ్యాంక్ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. మానవహారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో జోనల్ పత్యేక అధికారి మరియు వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతో ప్రతీ నెలలో మూడవ శనివారం ఒక థీం తో కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రోజు థీం " ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడం". ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదమని కావున గ్రామంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జాగ్రత్తగా సేకరించి శాస్త్రీయంగా వాటిని నిర్వీర్యం చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో (కియోస్క్) అందజేయాలని తెలిపారు.ఇదే స్ఫూర్తిని గ్రామస్తులు కొనసాగించి గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలని. స్వచ్ఛత కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని తెలిపారు. శుభ్రతపై విద్యార్థులకు చిన్నతనం నుండే అవగాహన కల్పించాలన్నారు.జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ మానవాళికి ఎంతో నష్టం చేకూర్చే ఈ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని కనుక ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ మరియు శాస్త్రీయంగా వాటిని నిర్వీర్యం చేయడం పై ప్రజల్లో అవగాహన కలిగించాలని. ప్లాస్టిక్ నకు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగం మరియు తడిచెత్త - పొడి చెత్త వేరు చేయడం వాటిని క్లాప్ మిత్రులకు అందజేయడం దైనందిన కార్యక్రమంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు.శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ గ్రామస్తులందరు ఈ కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం ఈ వేస్ట్ కలెక్షన్ స్టోరేజ్ కియోస్క్ ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు జిల్లా గృహనిర్మాణ అధికారి బి.శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతులు అధికారి కె రాజేశ్వరి, ఎంపీడీఓ పి.ఆంజినేయులు, తహసీల్దార్ ఎ.రామారావు, సచివాలయ సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్ నందు వివిధ విభాగాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం మరియు ఆర్ట్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా మెయిన్ లైబ్రరీ వద్ద , కాన్వకేషన్ హాల్ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. విద్యార్థులు , అధ్యాపకులు, స్కాలర్లు పాల్గొని ఈ ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, రోడ్లన్నీ శుభ్రం చేసి, పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. నరసింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్.ప్రొఫెసర్. హరినాధ్, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్.పేటేటి ప్రేమానందం, ఏయూ ఆర్ట్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ పీవో డా.హరీష్ , సీనియర్ అధ్యాపకులు ప్రొఫెసర్ .వీర్రాజు, డా.టి.నాగరాజు, డా.పీ వీ రామ్, డా. జి .ప్రియాంక, డాక్టర్ .డి.రంగనాధ్ రాయ్, డా. వి. దంతేశ్వర రావు , బి.సొనాలీ, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్‌తో ఎస్‌వికె నిర్మాత, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్‌ని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈరోజు ఫోటో స్టేడియం లో జరిగే సంగీత విభావరి అద్భుతంగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సంగీత కార్యక్రమాల పట్ల విశాఖ ప్రజలు ఎంతో మక్కువ చూపుతారని, మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ డైరెక్టర్ మెహర్ రమేష్ గారు, జనసేన నేతలు సునీల్, రఘు, సతీష్, శ్రీధర్, ఈశ్వర రావు, రాజేష్, ప్రముఖులు పాల్గొన్నారు..

# లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్ లో అయ్యన్న స్కూల్ విద్యార్థుల ప్రతిభ



కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- విద్యాభ్యాసంలో ఉత్తమంగా చదివిన వారే పోటీ పరీక్షల్లో నెగ్గి అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారని తహసీల్దార్ డి.రమేష్ బాబు అన్నారు.స్థానిక అయ్యన్న స్కూల్లో లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్, ఐఐటి నీట్ ఫౌండేషన్ కోర్సెస్ మరియుసాట్( సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం ఆధ్వర్యంలో జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవంలో గోల్డ్ మెడల్స్, ప్రశంస పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్.కె. జి.నుండి టెన్త్ వరకూ చదువుతున్న విద్యార్థులు మెడల్స్, ప్రశంసా పత్రాలు సాధించడం అయ్యన్న విద్యా సంస్థల్లో ఉత్తమ విద్యా బోధనకు అద్దం పడుతోందన్నారు. ఈ గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను మిగతా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో అందుబాటులో ఫీజుల్లో ఉత్తమ విద్యాభోధన చేస్తున్న అయ్యన్న విద్యా సంస్థలను తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ రమేష్ బాబు అన్నారు. డాక్టర్ ఖాశీం మాట్లాడుతూ ఉత్తమ విద్యా భోదనతో అత్యుత్తమ ఫలితాల సాధనే మా లక్ష్యం అన్నారు.లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్ లో విజేత లైన నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి.విద్యార్దులు 49మందికి మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను, 6నుంచి 9వ తరగతికి చెందిన విద్యార్థుల్లో ఐఐటీ నీట్ కాంపిటీషన్స్ లో ర్యాంక్ సాధించిన విద్యార్దులు ఐదుగురు విద్యార్థులకు, అలాగే సాట్ లో ర్యాంక్స్ సాధించిన 5నుండి 9తరగతులకు చెందిన 16మంది విద్యార్థులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను తహసీల్దార్ రమేష్ బాబు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నూర్జహాన్, ప్రిన్సిపాల్ సుమతి, ఉపాధ్యాయులు పద్మిని,శ్రావణి, మున్ని, స్వాతి, చంద్రకళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వచ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రజల్లో అవగాహన కల్పించాలి



చోడవరం, (విశాఖ సమాచారమ్):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారం తప్పకుండా ప్రభుత్వం ఆదే శాల మేరకు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ చేపట్టాలని ఆదేశిం చిందని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ పేర్కొన్నారు శనివారం చోడవరం నియోజ కవర్గంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణ పర్యటించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణ మాట్లా డుతూ ఇంత భారీ కార్యక్రమానికి తక్కువ టైంలో సమయం కేటాయించినందుకు ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆంధ్ర బ్యాంక్ దగ్గర్లో ఉన్న ఈ వేస్ట్ ను రైతు బజార్ కూరగాయల వేస్ట్ను కలెక్టర్,ఎమ్మెల్యే, అధికారులు సమక్షంలో రీసైకిలింగ్ చేసి మిషన్లో వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇళ్లల్లో షాపుల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ సేకరించాలని తడి పొడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఈ వేస్ట్ సెంటర్ల ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులతో జిల్లా కలెక్టర్ విజయకృష్ణ ఫోటో తీయించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు శ్రమకి తగ్గ ప్రతిఫలం అందక వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టం వెలకట్టలేనిది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎం ఎస్ రాజు, ఎంపీపీ, గాడి కాసులమ్మ, మరియు ఉన్నత అధికారులు పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూలోకమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న బత్తుల



చోడవరం, (విశాఖ సమాచారమ్):- చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం గంటికొర్లం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భూలోకమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మరియు నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

2nd pages.qxd 4/19/2025 8:31 PM Page 8



# క్రీడా సమాచారమ్

## సలాం.. ఐపీఎల్ కెమెరామెన్

టెన్షన్స్, ఎమోషన్స్, డ్రామా.. ప్రతి ఐపీఎల్ మ్యాచ్‌లో అభిమానుల్ని రక్తి కట్టిస్తున్నాయి. దాంతోపాటు కొన్ని దృశ్యాలు అటు మైదానాల్లో, ఇటు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.

రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోనీ ఔటైనప్పుడు ఆర్యప్రియ భుయాన్ గుండె ముక్కలైంది. ఆ సమయంలో ఆర్యప్రియ పెట్టిన ఎక్స్‌ప్రెషన్స్‌ని కెమెరామన్ భలే ఒడిసి పట్టాడు. దానికి కుర్రాళ్లు ఫిదా అయ్యారు. అప్పటిదాకా అనామకంగా ఉన్న ఆర్యప్రియ.. ఐదు రోజుల్లోనే తన ఫాలోయర్లను 16వేల నుంచి నాలుగు లక్షలకు పెంచుకుంది. అదీ ఐపీఎల్ కెమెరామన్ పవర్.

హెలీక్యాప్టర్ షాట్ అంటే ధోనీనే గుర్తొస్తాడు. కానీ ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషబ్ పంత్.. ధోనీ ముందే హెలీక్యాప్టర్ షాట్‌తో బంతిని బౌండరీ దాటించాడు. మిస్టర్ కూల్ రిషబ్‌ని మెచ్చుకుంటూ చప్పట్లు కొట్టాడు. 'వీడెవడ్రా.. నా స్టైల్‌ని దొంగిలించాడు.. అని చిరాకు పడాల్సిన ఓనర్, ఇలా ఎంకరేజ్ చేస్తాడేంటి?' అంటూ ధోనీ అభిమానులు అసంతృప్తి వెల్లగక్కారు.

ఎస్ఆర్‌హెచ్ కుర్రాడు అభిషేక్ శర్మ పంజాబ్‌పై సెంచరీ బాదగానే.. కుడి చేతిని పైకి ఎత్తి బొటనవేలు, చూపుడు వేలితో 'ఎల్' ఆకారం సృష్టించాడు. ఏంటిది చెప్మా అంటే 'మీ అభిమానానికి నా లవ్' అన్నాడు. వెంటనే యూత్ దాన్ని అందుకున్నారు. ప్రేమను వ్యక్తం చేయడానికి మాకో కొత్త సంజ్ఞ దొరికిందని సంబర పడుతున్నారు.



'ఐపీఎల్ అంటే ఏంటి?' అని అడిగితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ అని చిన్న కుర్రాడైనా ఇట్టే చెబుతాడు. కానీ ప్రపంచంలోని మేటి క్రికెటర్లను మన గడ్డపైకి రప్పించి, వాళ్లలో వాళ్లు కొట్టుకునేలా చేసే లీగ్ అని వేళాకోళ మాడుతున్నారు నెటిజన్లు. ఎస్ఆర్‌హెచ్, పంజాబ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియన్లు హెడ్, స్టాయినిస్ తగువులాడుకోవడం చూశాక ఈ అభిప్రాయానికి వచ్చారు.

## నరాలు తెగే ఉత్కంఠ.. ఆఖరికి..



వన్డే ప్రపంచకప్ ఆడాలన్న స్కాట్లాండ్ ఆశలు ఆవిరయ్యాయి. ఐసీసీ టోర్నీ బరిలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో స్కాటిష్ జట్టు ఓటమిపాలైంది. కాగా ఈ ఏడాది సెప్టెంబర్–అక్టోబర్‌లలో భారత్ వేదికగా మహిళల వన్డే వరల్డ్‌కప్ టోర్నీ జరగనున్న విషయం తెలిసిందే.

**ఒక్క వికెట్ తేడాతో**

ఈ నేపథ్యంలో పాకిస్తాన్ వేదికగా ఇందుకు సంబంధించి క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జరిగిన వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్ టోర్నీ లీగ్ మ్యాచ్‌లో ఐర్లాండ్ ఒక్క వికెట్ తేడాతో స్కాట్లాండ్‌ను ఓడించింది.

ఒకవేళ ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ గెలిచి... శనివారం పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓడిపోతే స్కాట్లాండ్ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించేది. కానీ స్కాట్లాండ్ ఆశలపై ఐర్లాండ్ నీళ్లు కుమ్మరించింది.

**కేథరీన్ బ్రైస్ అజేయ సెంచరీ వృథా**

లాహోర్ వేదికగా ఐర్లాండ్‌తో పోరులో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 268 పరుగులు సాధించింది. కెప్టెన్ కేథరీన్ బ్రైస్ – 137 బంతుల్లో 131 నాటౌట్ 14 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీ చేసి స్కాట్లాండ్‌కు గౌరవప్రద స్కోరు అందించింది.

**నరాలు తెగే ఉత్కంఠ.. ఆఖరికి..**

అనంతరం ఐర్లాండ్ జట్టు సరిగ్గా 50 ఓవర్లు ఆడి 9 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు సారా ఫోర్బ్స్ (55బీ 6 ఫోర్లు), కెప్టెన్ గ్యాబీ లూయిస్ (61బీ 9 ఫోర్లు), లౌరా డెలానీ (57 నాటౌట్‌బీ 4 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేసి ఐర్లాండ్ విజయంలో ముఖ్యపాత్ర పోషించారు.

ఆరు జట్లు పోటీపడుతున్న ఈ క్వాలిఫయింగ్ టోర్నీలో స్కాట్లాండ్, ఐర్లాండ్ తమ ఐదు లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసుకొని నాలుగు పాయింట్లతో వరుసగా మూడో, నాలుగో స్థానంలో నిలిచాయి.

**పాక్ బెర్తు ఖరారు**

ఇక చివరి రౌండ్ లీగ్ మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ జట్టుతో పాకిస్తాన్.. థాయ్‌లాండ్ జట్టుతో వెస్టిండీస్ శనివారం తలపడతాయి. ఇదిలా ఉంటే.. హ్యాట్రిక్ విజయాలతో పాకిస్తాన్ ఇప్పటికే వరల్డ్‌కప్‌కు అర్హత పొందగా... రెండో బెర్త్ కోసం బంగ్లాదేశ్, వెస్టిండీస్ రేసులో ఉన్నాయి. బంగ్లాదేశ్ ఆరు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

## శభాష్ సౌమ్య...

- భారత మహిళల ఫుట్‌బాల్ లీగ్‌లో మెరిసిన తెలంగాణ అమ్మాయి
- తొలిసారి ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టైటిల్ దక్కడంలో కీలకపాత్ర
- తొమ్మిది గోల్స్‌తో భారత్ నుంచి టాప్ స్కోరర్‌గా ఘనత




**హైదరాబాద్:** అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ ఉమెన్ లీగ్ (ఐడబ్ల్యూఎల్) ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) జట్టు తొలిసారి చాంపియన్‌గా అవతరించింది. ఈస్ట్ బెంగాల్ జట్టుకు తొలిసారి టైటిల్ దక్కడంలో తెలంగాణ అమ్మాయి సౌమ్య గుగులోత్ కీలకపాత్ర పోషించింది. మిడ్‌ఫీల్డర్ పొజిషన్‌లో ఆడే సౌమ్య మొత్తం 9 గోల్స్ సాధించి ఐడబ్ల్యూఎల్ 2024%–%2025 సీజన్‌లో అత్యధిక గోల్స్ చేసిన ప్లేయర్ల జాబితాలో మూడో స్థానంలో నిలిచింది.

ఈస్ట్ బెంగాల్‌కే చెందిన ఫాజిలా ఇక్వాపుట్ (ఉగాండా) 24 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా.. ఈస్ట్ బెంగాల్‌కే చెందిన ఎల్షాదాయ్ అచెమ్‌పోంగ్ (ఘనా) 10 గోల్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో విదేశీ క్రీడాకారిణులు ఉండటంతో... తాజా ఐడబ్ల్యూఎల్‌లో అత్యధిక గోల్స్ చేసిన భారతీయ క్రీడాకారిణిగా సౌమ్య గుర్తింపు పొందింది. ఈ ఏడాది జనవరి 10వ తేదీన మొదలైన ఈ లీగ్ ఏప్రిల్ 18న ముగిసింది. మొత్తం ఎనిమిది జట్లు డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో ఒక్కో జట్టుతో రెండుసార్లు చొప్పున తలపడ్డాయి.

ఈస్ట్ బెంగాల్ జట్టు నిర్ణీత 14 మ్యాచ్‌లు ఆడి 37 పాయింట్లతో అగ్రస్థానాన్ని అలంకరించింది. ఈస్ట్ బెంగాల్ జట్టు 12 మ్యాచ్‌ల్లో గెలిచి, ఒక మ్యాచ్‌ను 'డ్రా' చేసుకొని, ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. ఓవరాల్‌గా ఈస్ట్ బెంగాల్ జట్టు 38 గోల్స్ చేసి, ప్రత్యర్థి జట్లకు 10 గోల్స్ సమర్పించుకుంది. ఇప్పటి వరకు ఐడబ్ల్యూఎల్ ఎనిమిదిసార్లు జరగ్గా... గోకులం కేరళ జట్టు మూడుసార్లు చాంపియన్‌గా నిలిచింది. ఈస్టర్న్ స్పోర్టింగ్ యూనియన్, రైజింగ్ స్టూడెంట్స్ క్లబ్, సేతు క్లబ్, ఒడిశా ఎఫ్‌సీ ఒక్కోసారి విజేతగా నిలిచాయి.

**రెండోసారి విజేత జట్టులో...**

నిజామాబాద్ జిల్లాలోని కూనేపల్లి గ్రామానికి చెందిన 23 ఏళ్ల సౌమ్య ఖాతాలో రెండోసారి ఐడబ్ల్యూఎల్ టైటిల్ చేరింది. సౌమ్య 2021–2022 ఐడబ్ల్యూఎల్ సీజన్ విజేత గోకులం కేరళ జట్టులోనూ సభ్యురాలిగా ఉంది. 2015లో భారత అండర్–14 జట్టుకు... 2016లో భారత అండర్–16 జట్టుకు ఆడిన సౌమ్య 2016 నుంచి 2018 వరక భారత అండర్%–%19 జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 2021లో భారత సీనియర్ మహిళల జట్టులోకి ఎంపికైన సౌమ్య ఇప్పటి వరకు ఓవరాల్‌గా 33 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి ఐదు గోల్స్ సాధించింది.

## మూడున్నర కేజీల గంజాయితో ఇద్దరు అరెస్టు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):–** పోలీసులకు ముందుగా రాబడి సమాచారం ప్రకారం చోడవరంలో గల ప్రభుత్వ పాలిటెక్నికల్ కాలేజ్ ఎదురుగా ఇద్దరు తమిళనాడుకు చెందిన వ్యక్తులు అనుమానంగా సంచరిస్తుండగా,వారి వద్ద ఎండు గంజాయి ఉన్నదని నమ్మదగిన సమాచారం మేరకు, ఉన్నతాధికారులు అనుమతి తో రైడ్ చేయగా వారు వద్ద వారి వద్ద 3.85 కేజీల గంజాయి నీ స్వాధీనం చేసుకోవడం జరిగింది అని తెలిపారు.ఇందులో ఒక వ్యక్తి పేరు మదన్ బాలాజీ ,18 సం , తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ కు చెందినవాడిగా, ఇంకొక వ్యక్తి పేరు ఎస్ దినేష్, అను తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తుల్ని ఎన్ డి పి ఎస్ యాక్ట్,1985 ప్రకారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని, అయితే సదరు ఎండు గంజాయిని పాడేరు లో గుర్తుతెలియని ప్రదేశంలో 10 వేలు కు కొని ,వారి ప్రాంతంలో 50వేలు కి అమ్ముతామని తెలిపారు. గతంలో ఇలా నాలుగు సార్లు రవాణా చేసారు అని స్టేషన్ సిబ్బంది కె .వి .పాపునాయుడు తెలిపారు.

## నేడు సత్తెమ్మ తల్లి- మరిడిమాంబ. అమ్మవారి పాదాలు ప్రతిష్ట

- ప్రధాన రహదారిపై వెళ్లే అప్పన్న భక్తులకు దర్శన భాగ్యం
- త్వరలో పరమ శివుడు విగ్రహం ఏర్పాటు



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):–** సింహాద్రినాథుడి సోదరి, అడవివరం, శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తెమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణానికి సమీపంలో నూతనంగా అమ్మవారి పాదాలు ప్రతిష్టించనున్నట్లు సింహాచలం దేవస్థానం మాజీ ధర్మ కర్త, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు పి వెంకటరావు లు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు వేద మంత్రాలు, మృధు మధుర మంగళ వాయిద్యాల నడుమ భక్తులు సమక్షంలో అమ్మవారి పాదాలు ప్రతిష్ట అత్యంత ఘనంగా జరుగుతుందన్నారు. ఇక మీదట ఆయా గ్రామాల ప్రజలతో పాటే ప్రధాన రహదారి మీదుగా వెళ్లే అప్పన్న భక్తులంతా తొలుత అమ్మవారి పాదాలను దర్శించుకోవచ్చునన్నారు.అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చునన్నారు. పొలిమేర దేవతగా ఆయా గ్రామాల ప్రజలను నిరంతరం రక్షించే కల్పవల్లిగా సత్తెమ్మ తల్లి,మరిడిమాంబ అమ్మవారు ఆలయ చరిత్ర లో అత్యంత ప్రాచుర్యం పొందారన్నారు.. అలాగే అమ్మవారు నిత్యం ఎంతోమంది భక్తుల పూజలు అందుకుంటున్నారన్నారు. త్వరలోనే ఆలయంలో మరో బాగాన పరమశివుడు విగ్రహం కూడా ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణం బయట గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. దశలవారీగా ఈ ఆలయాన్ని అత్యంత వైభవం గా, మరింతగా అభివృద్ధి చేయడమే తమ కమిటీ ఏకైక లక్ష్యం అన్నారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గంట్ల కనకరాజు, జాయింట్ సెక్రెటరీ బలి రెడ్డి శ్రీనివాస్తదితరులు ఏర్పాట్లు లో పాల్గొన్నారు.



## ప్రారంభమైన ఎస్సీవర్గీకరణ విజయోత్సవాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** ఆంధ్రా యూనివర్సిటీ లో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాల కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన. ఎంఆర్పీఎస్.

మాదిగ జాతి 30 ఏళ్ళ చిరకాల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరింది.

జాతి లక్ష్యాన్ని చేరుకునే విషయంలో ఎన్నో బాధలు, అవమానాలు, దుఃఖాన్ని దిగమింగి జాతిని విజయ తీరాలకు చేర్చిన పోరాటయోధుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అలాగే మన అమరవీరుల త్యాగం వృధా కాలేదు.

ఈ సందర్భంగా వర్గీకరణ విచారణ జరుగుతున్న సందర్భంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం నుండి వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్ దాఖలు చేసేందుకు కృషి చేసిన లిభారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు జరిగినందుకు విశాఖ జిల్లా తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రా యూనివర్సిటీ ఆచార్యులు టీవీ కృష్ణ,



ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లిపూడి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ మెయిన్ గేట్ ఎదురుగా మాదిగల ఆత్మ గౌరవ పతాకం దండోరా జెండా ను ఆవిష్కరించారు. అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి ఆంధ్రా యూనివర్సిటీలో సామాజిక న్యాయ సమానత్వానికి చిహ్నంగా ఉండబడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వర్గీకరణ విజయ సారథి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెంకట రావు , ఈ. వి.ఆ ర్. కుమార్, గౌటువాడ నర్సింగ రావు, పెట్లి వెంకట రమణ , అలమండ ప్రసాద్, తొత్తరముడి శ్రీనివాస్ రావు, కింతాడ రాజశేఖర్, అంజూరి దీపక్ , కడితి సాధు, గంట్యాడ అప్పలరాజు , దేవపల్లి సంపూర్ణం బాదం హనుమంత రావు ,కట్టమూరి డా. శామ్యూల్ జాన్ డా. చదువుల ఆశ కిరణ్, డా.ముసుగు ప్రసాద్ డా. పసలపూడి వెంకట రామ్ డా. సుబ్రహ్మణ్యం, డా. మోరంపూడి వెంకట రత్నం, డా.తాళ్ళూరి రాజా.అరుగొలను రాజు. తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పార్టీలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయి

- విశాఖ మేయర్ అవిశ్వాస తీర్మానంలో బయటపడ్డ కూటమి కుట్రలు
- మండిపడ్డ వైయస్ఆర్‌సీపీ నేతలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** వైయస్సార్‌సీపీ విశాఖ సిటీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, తైనాల విజయ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

విశాఖపట్నం మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో కూటమి పార్టీలు అడ్డదోవలో గెలిచి, నైతికంగా మాత్రం ప్రజల ముందు ఓటమి పాలయ్యారని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నాబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, తైనాల విజయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర లు అవిశ్వాస తీర్మానం తరువాత విశాఖపట్నం సిటీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ అవిశ్వాస తీర్మానం సాక్షిగా కూటమి పార్టీల కుట్రలు, కుతంత్రాలు మరోసారి బయటపడ్డాయని అన్నారు. అధికార బలంతో వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేసి, బెదిరింపులతో భయపెట్టి తమకు అనుకూలంగా ఓటు వేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూని చేశారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

గ్రేటర్ విశాఖ మేయర్ మీద పెట్టిన అవిశ్వాస తీర్మానం కోసం 74 మంది సభ్యులు అవసరమైతే అతికష్టం మీద ఆ ఫిగర్‌ను అందుకోగలిగారు. నిన్నమొన్నటి దాకా కూటమి పార్టీలు తమ వద్ద 80 నుంచి 85 మంది కార్పొరేటర్లు ఉన్నారంటూ చేసిన ప్రచారమంతా ఉత్తదేనని తేలిపోయింది. గత నెల 21న అవిశ్వాస తీర్మానం మీద లేఖ ఇచ్చినప్పుడే వారికి ఆ బలం లేదని అందరికీ తెలుసు. ఏదొరకంగా మా సభ్యులను ప్రలోభపెట్టి, బెదిరించి, భయపెట్టి లాక్కోవచ్చనే ఆలోచనతోనే అవిశ్వాసం కోసం లేఖ ఇచ్చారని అర్థమవుతుంది. ఇలా అడ్డదారిలో గెలిచిన కూటమి పార్టీ నాయకులు నిజం గెలిచింది, ధర్మం గెలిచింది, న్యాయం గెలిచింది అంటూ పచ్చి అబద్దాలను వల్లేవేస్తున్నారు. సొంత సభ్యుల బలంలేకోపోయినా అడ్డదారిలో గెలిచి, న్యాయం, ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదం. వారు గెలిచింది కేవలం మేయర్ పీఠం మాత్రమే. విశాఖ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని వారు కోల్పోయారు. దాదాపు 27 మంది వైయస్సార్‌సీపీ కార్పొరేటర్లను సంతలో పశువులను కొన్నట్టు కొన్నారు. వ్యాపారాలను నాశనం చేస్తామని బెదిరించి కొంతమంది లాక్కున్నారు. మా కార్పొరేటర్లకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో క్యాంపులను పెడితే మున్నార్‌లో ఉన్న మా సభ్యుల హోటల్ మీద దాడి చేసి దళిత మహిళా కార్పొరేటర్‌ను కిడ్నాప్ చేయాలనే కుట్ర చేశారు. ఎంపీ సీఎం రమేష్ కి చెందిన హెలిక్యాప్టర్ ద్వారా మున్నార్ నుంచి కొచ్చిన్‌కి అక్కడ్నుంచి స్పెషల్ ఫ్లైట్‌లో తరలించాలని చూశారు. ఆమె రూమ్‌లో ఒంటరిగా ఉండగా రాత్రి 1.30 గంటల సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానికులు, కేరళ పోలీసులతో కలిసి వెళ్లి కిడ్నాప్ చేయాలని ప్రయత్నించారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన విద్యావంతురాలైన యాదవ సామాజికవర్గానికి చెందిన మహిళ అయిన గొలగాని హరివెంకట కుమారికి వైయస్ జగన్ మేయర్‌గా అవకాశం కల్పిస్తే, ఆమెను పదవి నుంచి తొలగించడానికి చంద్రబాబు చేయని దారుణాలు లేవు. విశాఖను కార్పొరేట్లకు దోచిపెట్టడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. మేయర్ పీఠం కూడా ఉంటే విశాఖలో చెత్తను కూడా అమ్ముకోవచ్చని నీచస్థితికి ఈ ప్రభుత్వం దిగజారిపోయింది. విప్‌ను ఉల్లంఘించిన కార్పొరేటర్లపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

**కూటమి పార్టీలను ప్రజలు ఛీదరించుకుంటున్నారు**

**: ఎమ్మెల్సీ కుంభా రవిబాబు**

చంద్రబాబు జీవితమంతా కుట్రలు కుతంత్రాల మయం. అధికారం కోసం దిగజారిపోవడం, ప్రలోభాలకు గురిచేయడం ఆయన నైజం. మేయర్ మీద అవిశ్వాస తీర్మానం పెట్టేనాటికి గెలుస్తామన్న ధీమా వారిలోనే లేదు. అందుకే నెలరోజులు సమయం తీసుకుని వారి కుట్రలకు పదును పెట్టారు. అధికారాన్ని విచ్చలవిడిగా ప్రయోగించి విజయం సాధించారే కానీ, ప్రజలు మాత్రం కూటమి పార్టీలను ఛీదరించుకుంటున్నారు. వైయస్సార్‌సీపీకి అండగా నిలిచి ఓటేసిన కార్పొరేటర్లను అభినందిస్తున్నా. వారికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుంది. ఈరోజు కుట్రలు, కుతంత్రాలు, డబ్బు గెలిచింది. ప్రజాస్వామ్యం గెలిచిందని కూటమి నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటు. సందర్భం వచ్చినప్పుడు వారికి రాబోయే రోజుల్లో ప్రజలే చక్కని గుణపాఠం చెబుతారు.

రాష్ట్రంలో వైస్రాయ్ హోటల్ రాజకీయాలే నేటికీ నడుస్తున్నాయి. విశాఖ ప్రజలంతా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే 10 నెలల మేయర్ పీఠం కోసం దిగజారి రాజకీయాలు చేశారు. నాలుగేళ్లుగా మేయర్‌గా నిజాయితీతో పనిచేస్తున్న బీసీ మహిళను దించడం దారుణం. వైయస్సార్‌సీపీ నుంచి గెలిచిన కార్పొరేటర్లందరికీ విప్ జారీ చేశాం. 27 మంది విప్‌ను ధిక్కరించారు. వారిపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఏడు రోజుల్లో వారిని డిస్క్వాలిఫై చేయాలని లేఖలో కోరాం. అధికారులు పట్టించుకోకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం.అని తెలియజేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160123, vspnews4@gmail.com